తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం   సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
సోమవారం
29 జూన్ 2026
పేజీలు : 8







# పీసీఓడీ చికిత్స పేదలకు భారం

## ప్రైవేట్ దోపిడీకి అడ్డుకట్ట వేయాలి

**సంతానలేమి సమస్యలపై ప్రైవేట్ ఆస్పత్రుల కాసుల వేట.. ఉచిత వైద్యం అందించాలని మహిళల డిమాండ్**

**పిల్లల కోసం అప్పుల పాలు.. పీసీఓడీ చికిత్సను ప్రభుత్వమే ఉచితంగా చేపట్టాలి**

**పెద్దవూర జూన్ 28 (జనంసాక్షి):**
పెళ్లయిన కొత్తలో ఎన్నో ఆశలతో కొత్త జీవితాన్ని ప్రారంభించే దంపతులకు, ఐదేళ్ల లోపు పిల్లలు కలగకపోవడం ఒక పెద్ద శాపంగా మారుతోంది. దీనికి ప్రధాన కారణం మహిళల్లో మారుతున్న జీవనశైలి వల్ల వస్తున్న పీసీఓడీ/పీసీఓఎస్ ( గర్భాశయంలో నీటి బుడగల సమస్య) ఈ సమస్యపై సరైన అవగాహన లేకపోవడంతో, అమాయక పేద, మధ్యతరగతి ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రుల చుట్టూ తిరుగుతూ లక్షలాది రూపాయలు ధారపోస్తున్నారు. పిల్లల కోసం ఎంత ఖర్చైనా భరించాలనే తాపత్రయాన్ని ప్రైవేట్ హాస్పిటళ్లు తమకు అనుకూలంగా మార్చుకుని నిలువు దోపిడీ చేస్తున్నాయని గ్రామీణ, పట్టణ ప్రాంత మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**టెస్టుల పేరిట బాదుడు.. మందులతో అనారోగ్యం**
ఒక్కసారి హాస్పిటల్ మెట్లు?క్కితే స్కానింగ్‌కు రూ. 1200, బ్లడ్ మరియు యూరిన్ టెస్టులకు మరో రూ. 1200 చొప్పున కేవలం ప్రాథమిక పరీక్షలకే కనీసం రూ. 3000 వసూలు చేస్తున్నారు. ఇక నెలనెలా వాడే టాబ్లెట్ల ఖర్చు ఐదు వేల నుండి పది వేల రూపాయల వరకు ఉంటోంది. ఇంత ఖర్చు పెట్టి వాడుతున్న హార్మోన్ల మందుల వల్ల మహిళల శరీరంలో అనేక మార్పులు వచ్చి, ఊబకాయం, మానసిక ఒత్తిడి వంటి ఇతర అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారు. పిల్లల కోసం అప్పులు తెచ్చి మరీ చూపిస్తున్నా ఆశించిన ఫలితం దక్కడం లేదని బాధితులు కన్నీరు మున్నీరవుతున్నారు.

**ప్రభుత్వాల నిర్లక్ష్యం - ప్రైవేట్ ఆస్పత్రుల విచ్చలవిడి**
ఏళ్లు గడుస్తున్నా, ప్రభుత్వాలు మారుతున్నా ఈ పీసీఓడీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా పాలకులు ఆలోచించడం లేదు. ప్రభుత్వాలు పేదల కోసం వేల కోట్లు ఖర్చు పెడుతున్నామని ప్రగల్భాలు పలుకుతున్నా, మహిళల ఆరోగ్య రక్షణలో విఫలమవుతున్నాయని విమర్శలు వస్తున్నాయి. వైద్య వ్యవస్థను ప్రభుత్వం గాడిలో పెట్టకపోవడం వల్లే ప్రైవేట్ డాక్టర్లు ఇష్టా రాజ్యంగా ఫీజులు, మందుల పేరిట దోచుకుంటున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**మహిళల డిమాండ్లు ఇవే:**
గ్రామీణ మరియు పట్టణ ప్రాంత మహిళల సమస్యలను తీవ్రంగా పరిగణించి, ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు వెంటనే **మిగతా 2లో**


# నిధులు గంగపాలు.. నిర్లక్ష్యానికి నిలువుటద్దం

- మాడుగులపల్లి జడ్.పి.హెచ్.ఎస్, ప్రాథమిక పాఠశాల ఆవరణలో మూలనపడ్డ వాటర్ ప్లాంట్
- నిర్మాణం పూర్తయినా ప్రారంభానికి నోచుకోని వైనం
- పట్టించుకోని ఎంఈఓ, గ్రామ పరిపాలన అధికారులు
- తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న వందలాది మంది విద్యార్థులు, స్థానికులు





**మాడుగులపల్లి, జూన్ 28 (జనంసాక్షి):**
ప్రభుత్వ నిధులు ఎలా వృధా అవుతున్నాయో, అధికారుల నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో చెప్పడానికి నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్, ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్మించిన వాటర్ ప్లాంటే నిదర్శనం పాఠశాలల్లో చదువుకునే వందలాది మంది విద్యార్థులతో పాటు స్థానిక గ్రామ ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వ నిధులతో ఈ ప్లాంట్‌ను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించారు అయితే పనులు పూర్తయి నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు దీనిని ప్రారంభించకపోవడంతో నిరుపయోగంగా మారి, వృధాగా దర్శనమిస్తోంది హైస్కూల్, ప్రాథమిక పాఠశాల విద్యార్థుల తాగునీటి అవసరాలను, వసతులను పర్యవేక్షించాల్సిన మండల విద్యాశాఖ అధికారి కి దీనిపై కనీస బాధ్యత లేనట్లు కనిపిస్తోందని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు అలాగే మండల కేంద్రంలో మౌలిక వసతులను పరిశీలించి, సమస్యలను పరిష్కరించాల్సిన గ్రామ పరిపాలన అధికారి సైతం ఈ ప్లాంట్ ప్రారంభోత్సవంపై ఎలాంటి చొరవ చూపడం లేదు ఒకరిపై ఒకరు నెపం నెట్టుకుంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప, పిల్లల దాహార్తిని తీర్చాలనే ఆలోచన అధికారులకు లేకపోవడం శోచనీయం ఇది ఎవరి నిర్లక్ష్యమో తెలియక గ్రామ ప్రజలు అయోమయంలో పడ్డారు.లక్షల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన ఈ ప్లాంట్ అందుబాటులోకి రాకపోవడంతో, రెండు పాఠశాలలకు చెందిన విద్యార్థులు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అటు మండల కేంద్రంలోని స్థానిక ప్రజలకు కూడా ఈ నీరు అందకుండా పోయింది ప్లాంట్ నిర్మించి కళ్లముందే ఉన్నా, అధికారులు, ప్రజాప్రతినిధుల పట్టింపులేని తనం వల్ల చుక్క నీరు కూడా వాడుకోలేకపోతున్నాం అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా నల్గొండ జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, మాడుగులపల్లి మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్, ప్రాథమిక పాఠశాల ఆవరణలోని ఈ వాటర్ ప్లాంట్‌ను తక్షణమే ప్రారంభించి అందుబాటులోకి తీసుకురావాలని మండల ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.




# వృక్షో రక్షతి రక్షితః..
# కానీ రక్షించాల్సిన వారే నరికేస్తే?"

- ఎలాంటి అనుమతులు లేకుండా రహదారి పక్కన నాటిన చెట్ల నరికివేత
- ఒకపక్క కోట్లతో హరిత కార్యక్రమాలు... మరోపక్క నిమిషాల్లో చెట్ల హత్య
- రాజారం-బచ్చోడు రహదారిపై నిర్దాక్షిణ్యంగా చెట్ల తొలగింపు
- గ్రామ అధికారుల తీరుపై పర్యావరణ ప్రేమికుల ఆవేదన



**తిరుమలాయపాలెం, (జనంసాక్షి) :**
ఒక మొక్కను నాటి చెట్టుగా పెంచడానికి పదేళ్ల సమయం పడుతుంది. కానీ అదే చెట్టును నరికేయడానికి నాలుగు నిమిషాలు కూడా పట్టదు.మానవాళికి ప్రాణవాయువును **మిగతా 6లో**

# నిండు జీవితానికి రెండు చుక్కలు

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**

**అడ్డగూడూర్/జూన్ 28(జనంసాక్షి)**
యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ప్రారంభించారు. ఆస్పత్రికి వచ్చిన చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఐదేళ్లలోపు పిల్లలకు రెండు పోలియో చుక్కలు వేయించి వారు బంగారు భవిష్యత్తు కాపాడాలని తల్లిదండ్రులకు ఎమ్మెల్యే మందుల సామేలు సూచించారు.చిన్నారులకు వేసే రెండు పోలియో చుక్కలు జీవితానికి రక్షణగా, భవిష్యత్తుకు భరోసాగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డి.ఎమ్.హెచ్.ఒ మనోహర్, డాక్టర్ వీణ, అడ్డగూడూరు పి.హెచ్.సి వైద్యాధికారి డి.భార్గవి, డిపిహెచ్ఎన్ఓ సత్యవతి, పిహెచ్ఎన్ శారద, సూపర్వైజర్లు సరోజన, వెంకట నరసమ్మ, ఎం ఎల్ హెచ్. పి మౌనిక, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



**జనంసాక్షి కథనానికి స్పందన**

# కేజీబీవీ నీటి సమస్యపై అధికారుల తక్షణ చర్య

**బోరుకు మరమ్మతులు.. 24 గంటల నీటి సరఫరాకు చర్యలు**

**అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన తల్లిదండ్రులు, బాలల హక్కుల సంఘం నాయకులు**

**భువనగిరి, జూన్ 28 (జనంసాక్షి)**

భువనగిరి జిల్లా కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో నెలకొన్న నీటి కొరత సమస్యపై **జనం సాక్షి లో** ఈ నెల 26న "సరస్వతి నిలయంలో జల సంక్షోభం" శీర్షికతో ప్రచురితమైన కథనానికి జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ భాస్కర్ రావు శుక్రవారం సాయంత్రం కేజీబీవీ పాఠశాలను సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. తక్షణమే మున్సిపల్ వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా నిరంతరాయంగా కొనసాగించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అలాగే పాఠశాల ఆవరణలో చెడిపోయిన బోరును అత్యవసరంగా మరమ్మతులు చేయించాలని ప్రత్యేక అధికారి చంద్రకళకు సూచించారు. అధికారుల ఆదేశాల మేరకు ఆదివారం ఉదయం ప్రత్యేక అధికారి చంద్రకళ ఆధ్వర్యంలో చెడిపోయిన బోరుకు మరమ్మతులు చేపట్టి నీటి సమస్యను పరిష్కరించే చర్యలు ప్రారంభించారు. ఇదిలా ఉండగా, హుస్నాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ మర్రి పాండు యాదవ్ చొరవతో మున్సిపల్ కమిషనర్ చంద్రప్రకాశ్ రెడ్డి స్పందించి, కేజీబీవీ పాఠశాల, కళాశాలకు 24 గంటలపాటు నీటి సరఫరా అందించేలా ప్రత్యేక కుళాయి ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టారు. విద్యార్థినుల సమస్యపై వెంటనే స్పందించి చర్యలు తీసుకున్న జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ అధికారులతో పాటు సహకరించిన ప్రజాప్రతినిధులకు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థుల తల్లిదండ్రులు, బాలల హక్కుల సంఘం నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




సరస్వతి నిలయంలో జల సంక్షోభం
- నీటి కోసం బాలికల అవస్థలు
- అధికారుల పర్యటనలకే పరిమితమైన పరిష్కారం

జనంసాక్షి 26 Jun 2026 - Page 8 https://epaper.janamsakshi.org/clip/506997



# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**సంస్థాన్ నారాయణపురం జూన్ 28 (జనంసాక్షి):**
సంస్థాన్ నారాయణపురం మండలంలోని కంకణాల గూడెం గ్రామానికి చెందిన సిరిపంగి రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న 2001.2002 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు రమేష్ కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కుటుంబ సభ్యులకు రూ.30 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులో కూడా మిత్రుడి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.

# పీసీఓడీ చికిత్స పేదలకు భారం ప్రైవేట్ దోపిడీకి అడ్డుకట్ట వేయాలి

స్పందించాలని నల్గొండ జిల్లా మహిళా లోకం వేడుకుంటోంది. ప్రత్యేక కమిటీ ఏర్పాటు: ప్రైవేట్ హాస్పిటళ్ల దోపిడీపై, మహిళల ఆరోగ్య నష్టాలపై ప్రభుత్వం తక్షణమే ఒక ప్రత్యేక కమిటీని నియమించాలి. ఉచిత హెల్త్ క్యాంపులు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పీసీఓడీ నిర్ధారణ పరీక్షల (స్కానింగ్, బ్లడ్ టెస్టులు) కోసం ప్రభుత్వమే ఉచిత హెల్త్ క్యాంపులు నిర్వహించాలి. ఉచిత మందుల సరఫరా ప్రభుత్వ ఆస్పత్రులు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (ఖఊఅ) ద్వారా పీసీఓడీకి కావలసిన మందులను ఉచితంగా సరఫరా చేయాలి. వైద్య వ్యవస్థపై నిఘా గర్భాశయ సమస్యల చికిత్సల పేరిట దోపిడీకి పాల్పడే ప్రైవేట్ ఆస్పత్రులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి. స్త్రీ లేకపోతే సమాజ గమనం లేదు. కాబట్టి ప్రభుత్వం ఈ విషయాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని, నల్గొండ జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత వైద్యం, మందులు అందేలా చూడాలని బాధిత మహిళలు కోరుతున్నారు. ఈ వ్యవస్థను గాడిలో పెడితే పేద ప్రజలంతా ప్రభుత్వానికి రుణపడి ఉంటారని విజ్ఞప్తి చేస్తున్నారు.

# దాతృత్వం చాటుకున్న ఏడుదొడ్ల రవన్న

నాంపల్లి,జూన 28 (జనం సాక్షి)
మండలంలోని నేరళ్లపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల చిన్న రాములు అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న నాంపల్లి మండల మాజీ రైతు బంధు సమితి అధ్యక్షుడు ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి గ్రామానికి చేరుకొని రాములు పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అత్యక్రియల కొరకు 10000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో గ్రామ. సర్పంచ్ సాగర్ల యాదయ్య,ఉప సర్పంచ్ దాసరి వెంకన్న,మాజీ కో ఆప్షన్ ఎండి జాంగిర్, టేకులపల్లి లింగస్వామి, దాసరి తిరుమలయ్య,వీరమళ్ళ బిక్షమయ్య,ఏడుపుల చిన్న సైదులు,ఎడ్ల ఎల్లయ్య. పొలగోని వెంకన్న,సాగర్ల అంజి,టేకులపల్లి నాగేష్. ఎడ్ల లక్ష్మణ్, ఎడ్ల సైదయ్య పాల్గొనడం జరిగింది



# చిన్నారులకు పోలియో టీకాలు వేసిన చైర్మన్ చింతల చంద్రారెడ్డి



**హాలియా జనంసాక్షి జూన్ 28.**
ఆలియా మున్సిపాలిటీ పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన పోలియో టీకా శిబిరంలో హాలియా మున్సిపాలిటీ చైర్మన్ శ్రీ చింతల చంద్రారెడ్డి పాల్గొని ఐదు సంవత్సరాలకుముందు ఉన్న అన్ని చిన్నపిల్లలకు పాలియో చుక్కలు వేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలియో చుక్కల ఆవశ్యకతను వివరించారు . చైర్మన్ గారు ప్రతీ తల్లిదండ్రి తమ పిల్లలకు టీకా చేయించడంతో వారు పోలియో వ్యాధి నుండి రక్షింపబడతారని, తద్వారా వారి బంగారు భవిష్యత్తుకు దారితీస్తుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు:
6వ వారం కౌన్సిలర్ బొంగరాల యేసు రాజు
9వ వారం కౌన్సిలర్ చెరుపల్లి ముత్యాలు
5వ వారం కౌన్సిలర్ సలహాదారు చిట్టిపోలు కరుణాసాగర్
కో-ఆప్షన్ సభ్యులు ఎండి రషీద్, ఏఎన్ఎం స్వాతి, నాగరాజు, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఏకల్ పాఠశాల అంచల్ సమితి సమావేశం నిర్వహణ

**దేవరకొండ, జూన్ 28(జనం సాక్షి )**
ఏకల్ పాఠశాల అంచల్ సమితి సమావేశం ఆదివారం దేవరకొండ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లగొండ సమితి అధ్యక్షులు వనం జగదీశ్వర్,దక్షిణ తెలంగాణ పరిరక్షణ ప్రభారీ పుంగనూరు లింగయ్య దక్షిణ తెలంగాణ ఉపాధ్యక్షురాలు వనం సుజాత అంచల్ పరిధిలోని పాఠశాలల నిర్వహణ, విద్యార్థుల హాజరు, నాణ్యమైన విద్య, సంస్కార విలువల బోధన, గ్రామస్థుల భాగస్వామ్యం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో విద్యాభివృద్ధికి ఎకల్ పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. విద్యార్థులకు విద్యతో పాటు దేశభక్తి, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను పెంపొందించేలా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంచల్ సమితి ప్రశిక్షణ కార్యకర్త సందే కవిత, అభియాన్ కార్యకర్త గోరటి వెంకటయ్య, చందంపేట అంచల్ కార్యకర్త బిల్లకంటి శశికళ, పాఠశాల మాతాజీలు భాగ్య, కవిత, శాంతి, లలిత, రూప, అనూష, పద్మ మరియు కార్యాలయ కార్యకర్త రాంబాబు లు పాల్గొన్నారు.




కొండమల్లేపల్లి మండల వ్యాప్తంగా ఐదేళ్లలోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. పల్స్ పోలియో కేంద్రాలకు చిన్నారులను తీసుకువచ్చి తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంతో పాటు ప్రధాన కూడళ్లలో అధికారులు పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసి ఐదేళ్ళ లోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయించారు.

**జనంసాక్షి, కొండమల్లేపల్లి.**



# హ్యూమ్ పైలాన్ ప్రాజెక్టును ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి..

○ సీఎం రేవంత్ రెడ్డికి ఎల్లమ్మ అమ్మవారి చిత్రపటాని బహుకరించిన ఆలయ సిబ్బంది..

○మహిళా సర్పంచులకు అందని వీఐపీ పాసులు..



**కనగల్లు, జూన్ 28 (జనంసాక్షి)**
హ్యూ మ్ ప్రాజెక్టు ద్వారా మంజూరైన 13006 వేలకోట్ల రూపాయలతో రోడ్ల అభివృద్ధి, నిర్మాణానికి కనగల్ మార్కెట్ యార్ ను ఏర్పాటుచేసిన పైలాన్ ప్రాజెక్టు ను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సహచర మంత్రులతో కలిసి ఆదివారం ఆవిష్కరించారు.

**ధర్వేశిపురం ఎల్లమ్మ అమ్మవారి చిత్రపటం బహుకరణ..**
ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి చిత్రపటాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆలయ చైర్మన్ చీదేటి వెంకటరెడ్డి, ఆలయ ఈవో అంబటి నాగిరెడ్డి, సిబ్బంది కె ఉపేందర్ రెడ్డి, అర్చకులు శ్రవణ్ కుమార్ ఆచార్యులు, గాదె దామోదర్ రావు లు అందజేశారు. అనంతరం పైలాన్ నుంచి తిరుగు ప్రయాణంలో భారీ కేళ్ళ వద్ద వేచి ఉన్న ప్రజల వద్దకు సీఎం వెళ్లి అభివాదం చేస్తూ కాన్వాయ్ లో హెలిప్యాడ్ వద్దకు చేరుకొని ఎన్జీ కళాశాలలో జరిగే భారీ బహిరంగ సభకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రోడ్లు భవనముల ఉ సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్, భారీ నీటిపారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తం కుమార్ రెడ్డి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఎన్ బాలు నాయక్, కుందూరు జైవీర్, బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ నెలికంటి సత్యం, రోడ్లు భవనముల చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్, ఎస్పీ శరత్చంద్ర పవర్, తహసిల్దార్ బి పద్మ, ఎంపీడీవో వేద రక్షిత, జడటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు జి అనుపు రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ కన్వీనర్ గోలి జగాల్ రెడ్డి, శరత్ చంద్ర పవర్, కనగల్ సర్పంచ్ నర్సింగ్ మురళీధర్ గౌడ్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు ఓర్సు పెంటయ్య సర్పంచులు, అధికారులు తదితరులున్నారు.







## పోలియో రహిత సమాజం కోసం
# ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
### పీఏసీఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు

**తుంగతుర్తి జూన్ 28 (జనం సాక్షి)**
పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పీఏసీఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు. ఆదివారం తుంగతుర్తిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని సర్పంచ్ మల్లెపాక సాయిబాబాతో కలిసి ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి మాట్లాడారు. చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు చాలా ముఖ్యమన్నారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ లింగమూర్తి, హెచ్ఈఓ రవికుమార్, హెల్త్ అసిస్టెంట్లు గాజుల సోమన్న, లాకావత్ యాదగిరి, ఏఎన్ఎం భారతి, ఆశా కార్యకర్తలు సునీత, శోభ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

-జార్జిరెడ్డి పి.డి.ఎస్.యు నల్గొండ జిల్లా అధ్యక్షుడు కళాచారి



**పి.ఏ.పల్లి,జూన్ 28 (జనంసాక్షి)**
నల్లగొండ జిల్లా బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న నేపథ్యంలో జార్జి రెడ్డి పి.డి.ఎస్.యు నల్లగొండ జిల్లా అధ్యక్షుడు బొడ్డుపల్లి కళాచారి ని గుడిపల్లి పోలీసులు ఆదివారం ఉదయం ముందస్తుగా అరెస్టు చేశారు.ఈ సందర్భంగా కళాచారి మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో విద్యార్థి ఉద్యమాలను అణచివేయడం సాధ్యం కాదన్నారు.రాష్ట్రంలో విద్యారంగం తీవ్ర సమస్యలను ఎదుర్కొంటోందని,ప్రభుత్వ విద్యాసంస్థల్లో అధ్యాపకుల కొరత,మౌలిక వసతుల లేమి,ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు, పుస్తకాలు,యూనిఫాంల పేరుతో దోపిడీ కొగుతోందని ఆరోపించారు.స్కాలర్షిప్‌లు,ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అరెస్టులు ఉద్యమ స్ఫూర్తిని దెబ్బతీయలేవని,విద్యార్థుల హక్కుల కోసం జార్జి రెడ్డి పి డి ఎస్ యు సంఘం పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.



# నిండు జీవితానికి రెండు చుక్కలు..!

### పల్స్ పోలియో చుక్కలు వేసిన అంగడిపేట సర్పంచ్ చిరంజీవి

**పి.ఏ.పల్లి,జూన్ 28(జనంసాక్షి)**
పి.ఏ.పల్లి మండలం అంగడిపేట గ్రామపంచాయతీ నందు పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని అంగడిపేట సర్పంచ్ చిరంజీవి ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్స్ పోలియో చుక్కలు జీవితానికి రెండు చుక్కలు అని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరూ ఇంటిలో ఉన్న చిన్న పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలను వేయించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నెర్మటి సతీష్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాండు నాయక్,విడియాల సతీష్,హాస్పిటల్ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు అరెస్ట్ లు అప్రజాస్వామ్యం
### నాంపల్లి సతీష్

**నాంపల్లి,జూన్ 28 (జనం సాక్షి)**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నల్లగొండ జిల్లా పర్యటన సందర్భంగా ఎక్కడ అడ్డుకుంటారో అనే భయంతో బి జె వై ఎం నాంపల్లి మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ ని నాంపల్లి పోలీసులు తెల్లవారుజామున ముందస్తుగా అరెస్ట్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ నుండి అడ్డుకోవాలని ఎలాంటి పిలుపు ఇవ్వకున్నా అక్రమంగా అరెస్ట్ చేయడం సిగ్గుచేటు అన్నారు.కనీసం రాష్ట్రంలో నిరసన వ్యక్తం చేసే స్వేచ్ఛ లేదా అని మండిపడ్డారు పర్యటనలకు ముందు ముందస్తు అరెస్ట్ చర్యలను చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజా వ్యతిరేకత తారా స్థాయి లో ఉంది అని అర్థం అవుతుంది అన్నారు. ఇచ్చిన హామీలను అమలుచేయాలని డిమాండ్ చేశారు ఈ అక్రమ అరెస్ట్ లు మాకు కొత్తకాదని,అక్రమ అరెస్ట్ లకు,నిర్బంధాలకి, జైళ్ళకి బి జె పి నాయకులు బయపడరని తెలియజేశారు. అరెస్ట్ అయినా వారిలో వడ్డేపల్లి బి ఆర్ ఎస్ నాయకుడు బుషిపాక నాగేష్ ఉన్నారు.




# ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యం

-ఎస్సీ/ఎస్టీ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

-14వ వార్డు కౌన్సిలర్ దగ్గుపాటి కవిత బాబురావు,15వ వార్డు కౌన్సిలర్ నల్లగొండ సుజాత చంటి



**హుజూర్‌నగర్, (జనంసాక్షి):**ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని, ఎస్సీ/ఎస్టీ ప్రజల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తామని హుజూర్ నగర్ మున్సిపాలిటీ 14వ వార్డు కౌన్సిలర్ దగ్గుపాటి కవితబాబురావు, 15వ వార్డు కౌన్సిలర్ నల్లగొండ సుజాతచంటి లు అన్నారు. ఆదివారం రాష్ట్ర ఎస్సీ/ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ని, జిల్లా కమిషన్ సభ్యులు శంకర్ ని మర్యాదపూర్వకంగా కలిసి ఎస్సీ, ఎస్టీ వర్గాలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా హుజూర్‌నగర్ ప్రాంతంలోని ఎస్సీ, ఎస్టీ ప్రజలకు సంబంధించిన సంక్షేమం, అభివృద్ధి, ప్రభుత్వ పథకాల అమలు, విద్య, ఉపాధి, మౌలిక వసతులు తదితర అంశాలను కమిషన్ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన రాష్ట్ర ఎస్సీ/ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా కమిషన్ సభ్యులు శంకర్ సమస్యలను పరిశీలించి, న్యాయమైన వాటి పరిష్కారానికి కమిషన్ తరపున అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

జనంసాక్షి

# పోలియో రహిత సమాజ నిర్మాణంలో తల్లిదండ్రుల బాధ్యత తప్పని సరి

## మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్

**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
పోలియో రహిత సమాజ నిర్మాణంలో తల్లిదండ్రుల బాధ్యత తప్పనిసరి అని హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని హుజూర్ నగర్ లో ఏరియా హాస్పిటల్ నందు వైద్య, ఆరోగ్య శాఖ ఉప వైద్య అధికారి మాధవ కుమార్, ఆసుపత్రుల సమన్వయ అధికారి వెంకటేశ్వర్లు తో కలసి హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పుట్టిన శిశువు నుండి 5 సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులకు పోలియో నిరోధక చుక్కలను ప్రత్యేక పోలియో బూత్‌లు, ఆరోగ్య ఉపకేంద్రాల ద్వారా అందించారు. తల్లిదండ్రులు స్వచ్ఛందంగా తమ పిల్లలను పోలియో కేంద్రాలకు తీసుకువచ్చి చుక్కలు వేయించడంతో కార్యక్రమం విజయవంతమైందనీ మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ అన్నారు. మండల వ్యాప్తంగా 32 పోలియో కేంద్రాల ద్వారా సంచార జాతుల ఇటుక బట్టీల వద్ద, నిర్మాణ పనుల వద్ద ఉన్న పిల్లలకు మొబైల్ టీం ద్వారా పిల్లలకు పోలియో చుక్కలు అందించామని తెలిపారు. వ్యాక్సిన్ పొందని పిల్లలకు ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి ఆశా కార్యకర్తలు రెండవ రోజు, మూడవ రోజున గృహ సందర్శన ద్వారా పోలియో చుక్కలు అందించనున్నట్లు తెలియజేశారు. పల్స్ పోలియో విజయవంతానికి కృషి చేసిన ఆరోగ్య సిబ్బంది, ఆశా , అంగన్వాడి కార్యకర్తలకు, ప్రతినిధులకు స్వచ్ఛంద సంస్థల వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్,



కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ, రూట్ సూపర్వైజర్లు ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్, బస్తీ, పల్లె దవాఖాన వైద్యులు శ్రీ ప్రియ, అశ్రఫ్, చందన్ వివిధ వార్డుల కౌన్సిలర్లు, గ్రామ సర్పంచులు పాల్గొన్నారు.




## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

**కనగల్, జూన్ 28 (జనంసాక్షి)**
నల్లగొండ బహిరంగ సభలో పాల్గొనడంతో పాటు కనగల్ మండల కేంద్రానికి విచ్చేయుచున్న సీఎం రేవంత్ రెడ్డి పర్యటన దృష్టిలో పెట్టుకొని బిఆర్ఎస్ నాయకులను గృహ నిర్బంధంతోపాటు వారిని అరెస్టు చేసి ముందుగాస్థానిక పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి నాంపల్లి సర్కిల్ కు తరలించారు. అనంతరం సొంత పూచి కత్తుపై విడుదల చేశారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ ఎంపీపీ కరీం పాషా బుడమర్లపల్లి సర్పంచ్ కారింగ్ జానయ్య గౌడ్, పొనుగోడు సర్పంచ్ పుల్ల కరం అండాలు వెంకటేశం, మాజీ సర్పంచ్ మల్లెపల్లి అనిల్ కుమార్, టిఆర్ఎస్ నాయకులు దుబ్బ నాగరాజు, భూపతి, కట్టా స్వామి, శిరసాల కిషన్, సోషల్ మీడియా అధ్యక్షులు బుర్రి శ్రీమన్, కొండా రవి యాదవ్, కొండా నరేందర్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కందుల మోహన్, చనగోని నాగరాజు, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎండి అక్రమ్ తదితరులు ఉన్నారు.

## పల్స్ పోలియోను ప్రారంభించిన సర్పంచ్ శ్రీకాంత్ గౌడ్

**బీబీనగర్ (జనంసాక్షి):**
పల్స్ పోలియో దినంలో భాగంగా మండలంలోని రాఘవాపురం గ్రామంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ సిద్ధగోని శ్రీకాంత్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐదేళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ఐదేళ్ల లోపు ఉన్న చిన్నారులకు పోలియో చుక్కలను వేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు జక్కి నగేష్, గుంటిమిది విజయలక్ష్మి రవీందర్, గ్రామ ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



## పల్స్ పోలియో చుక్కలను పిల్లలకు తప్పనిసరిగా వేయించాలి

### - గుడిపల్లి సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి

**పి.ఏ.పల్లి/గుడిపల్లి, జూన్ 28(జనంసాక్షి)**



గుడిపల్లి మండల కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గుడిపల్లి సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ప్రియాంక,బిఎల్ఓ అలివేలు,ఆశా వర్కర్లు మరియు మాజీ వైస్ ఎంపీపీ ఆర్వపల్లి సరిత నరసింహా,వార్డు సభ్యులు ఎర్ర వంశీకృష్ణ, కత్తుల రమేష్,హెల్తు అసిస్టెంట్ గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

## అధికార పార్టీ మహిళా సర్పంచులకు అందని విఐపి పాసులు

కనగల్, జూన్ 28(జనం సాక్షి)
కనగల్లులోహ్యా మ్ ప్రాజెక్టు పైలాలను ఆవిష్కరణ లో సీఎం రేవంత్ రెడ్డిని కలవడానికి ఎదురుచూసిన అధికార పార్టీ మహిళా సర్పంచులకు విఐపి పాసులు ఇవ్వకపోవడంతో సర్పంచ్ హోదాలో ఉన్న మాకు పార్టీ నాయకులు, అధికారులు అగౌరపరచారని కార్యక్రమానికి పిలిచి అవమానించడం ఏమిటని అసహానికి లోనై ఆగ్రహం వ్యక్తం చేశారు.

**మండల విలేకరులను అవమానించిన మునుగోడు ఎస్సై..**
మండల కేంద్రంలో ముఖ్యమంత్రి పర్యటన కవర్ చేయడానికి వెలుతున్న కనగల్లు మండల విలేకరులను మునుగోడు ఎస్సై ఇరుగు రవి అడ్డుకొని మేము స్థానిక విలేకరులమని చెప్పిన అయితే నాకేంటి అని అక్కడికి వెళ్లి మీరు చేసేది ఏమిటని అతి ఉత్సాహంతో ప్రదర్శించిన ఎస్సై తీరును మండల ప్రెస్ క్లబ్ (ఎజచిఏ) తీవ్రంగా ఖండిస్తుందన్నారు.

# పోలేపల్లి న్యూట్రిషన్ హెల్త్ సెంటర్ లో జీతాల గోల్‌మాల్..?

- ఆయా జీతం లక్షల రూపాయలు పక్కదారి పట్టించారనే ఆరోపణలు
- ఆర్టీఐ కి 90 రోజులు గడిచినా సమాచారం ఇవ్వలేదని ఆవేదన
- సమగ్ర విచారణకు బాధితురాలి డిమాండ్

**చందంపేట, జూన్ 28 (జనంసాక్షి)**
చందంపేట మండలంలోని పోలేపల్లి న్యూట్రిషన్ హెల్త్ సెంటర్‌లో పనిచేస్తున్న ఆయా అందుగుల అంజమ్మ జీతం చెల్లింపుల్లో తీవ్ర అవకతవకలు జరిగాయని ఆరోపణలు వెలువడ్డాయి. ఈ వ్యవహారంలో సంబంధిత ఏపిఎం ముడి జయప్రసాద్‌పై జిల్లా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని బాధితురాలు కోరుతున్నారు.

**2018 నుంచి పూర్తి జీతం అందలేదని ఆరోపణ**
2018 నుంచి పోలేపల్లి న్యూట్రిషన్ హెల్త్ సెంటర్‌లో ఆయాగా పనిచేస్తున్న అందుగుల అంజమ్మకు ప్రారంభంలో నెలకు రూ.4,000 జీతం మంజూరైనప్పటికీ, తనకు రూ.2,000 మాత్రమే చెల్లించి మిగిలిన మొత్తాన్ని పక్కదారి పట్టించారని ఆమె ఆరోపిస్తున్నారు. మూడు నుంచి నాలుగు సంవత్సరాల పాటు పూర్తి జీతం ఇవ్వలేదని తెలిపారు. 2026 జనవరి నుంచి జీతం రూ.7,000కు పెరిగినా, చెక్కుల ద్వారా నగదు డ్రా చేసినప్పటికీ తనకు ఒక్క రూపాయి కూడా అందలేదని ఆమె పేర్కొన్నారు.






**రూ.4 లక్షలకు పైగా అక్రమంగా విత్‌డ్రా చేశారనీ ఆరోపణ**
స్కూలు అద్దె, ఆటో డ్రైవర్, మెయింటెనెన్స్, సామగ్రి కొనుగోలు వంటి పేర్లతో ఎమ్మెస్ అకౌంట్ నుంచి సుమారు రూ.4 లక్షలకు పైగా నగదు తీసుకున్నట్లు బాధితురాలు ఆరోపించారు. ఈ వ్యవహారంపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు విచారణ ప్రారంభం కాలేదని తెలిపారు.

**ఆర్టీఐ కి స్పందన లేదని ఆవేదన**
ఎమ్మెస్ అకౌంట్ స్టేట్‌మెంట్ కోసం సమాచార హక్కు చట్టం ఆర్టీఐ కింద దరఖాస్తు చేసిన 90 రోజులు గడిచినా సంబంధిత అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని బాధితురాలు తెలిపారు. దీంతో వాస్తవాలను దాచిపెట్టే ప్రయత్నం జరుగుతోందని ఆమె అనుమానం వ్యక్తం చేశారు.
బాధ్యులపై సమగ్ర విచారణ ఉన్నతాధికారులకు తో జరపాలని ఆమె ఆరోపణలు చేస్తున్నారు. నాకు జీతం ఇవ్వకుండా పక్కదారి పట్టించిన వారిపై చట్టపరమైన, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ నిధుల దుర్వినియోగంపై పూర్తి స్థాయి దర్యాప్తు చేపట్టాలని బాధితురాలు జిల్లా ఉన్నతాధికారులను కోరుతున్నారు.

## నేడు శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

**వలిగొండ, జూన్ 28( జనంసాక్షి)**
మండలంలోని వెంకటాపురంలోని శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ అనుబంధ దేవాలయమైన శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా నేడు అలివేలు మంగ, పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వాహన అధికారి వెంకటయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం గణపతి పూజ, ద్రావిడ ప్రబంధ పారాయణం, అర్చన మొదలగు పూజా కార్యక్రమాలు వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దశరథ, సర్పంచ్ కర్నెకంటి కళమ్మ యాదయ్య, వార్డ్ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# హలో బి.సి చలో భువనగిరి పోస్టర్ ఆవిష్కరణ

## భువనగిరి సభను విజయవంతం చేయాలి

**అడ్డగూడూర్/జూన్ 28(జనం సాక్షి)**
రాజ్యాధికారం సాధించినప్పుడే పీడిత, బహుజన వర్గాల జీవితాల్లో నిజమైన మార్పు సాధ్యమవుతుందని రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చూపిన రాజ్యాధికార మార్గమే సమాజంలోని అన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారమని ఆయన పేర్కొన్నారు.ఆదివారం అడ్డగూడూర్ మండల కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తాలో జూలై 5న భువనగిరిలో జరగనున్న రాజ్యాధికార సమరభేరి సభ పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు.డాక్టర్ అంబేద్కర్ రాజ్యాధికారాన్ని సామాజిక, ఆర్థిక, రాజకీయ విముక్తికి ప్రధాన ఆయుధంగా భావించారని, అదే ఆశయంతో పీడిత ప్రజల నాయకుడు తీన్మార్ మల్లన్న నాయకత్వంలో రాజ్యాధికార పార్టీ బహుజనుల రాజకీయ సాధికారత కోసం ఉద్యమిస్తున్నదని తెలిపారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా పేదలు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీల జీవితాల్లో ఆశించిన స్థాయిలో మార్పు రాలేదని అన్నారు. అధికారాలు కొద్ది వర్గాల చేతుల్లోనే కేంద్రీకృతం కావడంతో సామాజిక అసమానతలు మరింత పెరిగాయని విమర్శించారు.జూలై 5న భువనగిరిలో జరిగే రాజ్యాధికార సమరభేరి సభకు రాష్ట్ర వ్యాప్తంగా అపూర్వ స్పందన లభిస్తోందని, ప్రతి గ్రామం నుంచి ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చే వాతావరణం కనిపిస్తోందని చెప్పారు. ఈ సభను ప్రతి బహుజన కుటుంబం తమ ఇంటి సభగా భావించి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాజ్యాధికారం సాధించడమే బహుజనుల ఆత్మగౌరవాన్ని కాపాడే మార్గమని, సమాన అవకాశాలు, సమాన హక్కులు, సమాన అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని వట్టే జానయ్య యాదవ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బందారపు నర్సయ్య గౌడ్, ఉపాధ్యక్షులు ఎల్లబోయిన ఓదేల్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు పటేల్ వనజ అక్క, కార్యదర్శి కొమ్ముల ప్రవీణ్ రాజ్, బత్తిని మీనా, చింతకింది ఉషారాణి, పసల రోజారాణి,





డప్పు యాదగిరి, శివర్ల శ్రీనివాస్ యాదవ్, కాల్మెల్ల నర్సయ్య, మేడేబోయిన యాదగిరి, గొలుసుల శ్రీను, రఘువర్ధన్, ఎలిమినేటి బుచ్చయ్య, నామాల నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.




సీఎం రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లా పర్యటన సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకుల ముందస్తు అరెస్టులు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు భూతరాజు భరత్ కుమార్ అన్నారు. నల్గొండ జిల్లా ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలను ముందస్తు అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలను కాలరాయడమేనని అయన విమర్శించారు.ప్రజా సమస్యలను ప్రశ్నించే హక్కు ప్రతి రాజకీయ పార్టీకి, ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిందని అయితే అధికార పార్టీ ప్రజా సమస్యలను ప్రశ్నించిన వారిని ముందస్తు అరెస్టులతో అణిచివేయాలని ప్రయత్నించడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టుతో సమానమని ఆయన అన్నారు. ఇలాంటి బెదిరింపులు అరెస్టులకు భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు ఎట్టి పరిస్థితుల్లోనూ భయపడరని ప్రజా సమస్యలపై తన పోరాటం మరింత ఉధృతంగా కొనసాగుతుందని అయన పేర్కొన్నారు.

**కొండమల్లేపల్లి, జనంసాక్షి.**

## పల్స్ పోలియో ప్రతి బిడ్డకు రక్షణ కవచం

### చైర్మన్ మొగుదల పావని రమేష్ గౌడ్

**చౌటుప్పల్ జూన్ 28(జనం సాక్షి)**
బస్టాండ్ఆవరణలో,ప్రభుత్వ ఆసుపత్రిలో పల్స్ పోలియో కార్యక్రమానికి చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదల పావని రమేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని చిన్నారులకి పోలియో చుక్కలు వేశారు. అనంతరం చైర్పర్సన్ మొగుదల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, తల్లిదండ్రులు తమ ఐదేళ్ల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొసనం రాకేష్ రెడ్డి, పాక చిరంజీవి, చింతల ఉమామహేశ్వరి సాయిలు, ఎండి హను బాయ్, బత్తుల జయమ్మ దాస్,వైద్యాధికారులు సుమన్ కళ్యాణ్, కాటమరాజు పాండురంగారావు, వైద్య సిబ్బంది,ఆశ వర్కర్లు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలి

**సూర్యాపేట(జనంసాక్షి):**



ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలను వేయించాలని డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ,మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మాతా శిశు సంరక్షణ కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు చుక్కల పోలియో మందు వేయించడం ద్వారా పిల్లలకు ఆరోగ్య రక్షణ లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫివుల్లా,జిల్లా వ్యాక్సినేషన్ ఆఫీసర్ డాక్టర్ కోటిరత్నం, జిల్లా గణాంక అధికారి బాసిత్, డాక్టర్ వాసవి,డీవీఎల్ఎం నవకాంత్, విసీసీఎం లతీఫ్, డీసీఎంహెచ్ ఉపేందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**○ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి ○మొక్కలను నాటి సంరక్షించాలి**

**సూర్యాపేట(జనంసాక్షి):**
పర్యావరణ పరిక్షణ మనందరి బాధ్యత అని సుధాకర్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఎండీ మీలా మహాదేవ్ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రీన్ వాక్ ను మణి దంత వైద్యశాల వద్ద ఆయన ప్రారంభించి మాట్లాడారు. పర్యావరణమే మన భవిష్యత్తు అనే విషయాన్ని మర్చిపోకూడదన్నారు.భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ప్రాణవాయువును అందించాలంటే పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు.పెరుగుతున్న భూ, జల,వాయు కాలుష్యం, అడవులు చెట్లు తగ్గిపోవడం, వాతావరణ మార్పులు ప్రభావంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ పచ్చదనం పెంపునకు కృషి చేయాలని పేర్కొన్నారు.మొక్కలను నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని కోరారు.ప్లాస్టిక్ వాడకంతో భవిష్యత్తులో మానవాళికి ప్రమాదం ఉందన్నారు.ప్లాస్టిక్ కవర్ల వాడకంతో కలిగే అనర్థాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ రహిత సంచులనే వినియోగించాలని అన్నారు.మణి దంత వైద్యశాల నుండి ప్రారంభమై గ్రీన్ క్లబ్ సభ్యుల ర్యాలీ శంకర్ విలాస్ సెంటర్, కూరగాయల మార్కెట్, శరభమ్మ హోటల్ నుండి తిరిగి తెలంగాణ తల్లి విగ్రహం వరకు గ్రీన్ వాక్ కొనసాగింది. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ తోట కిరణ్, దేవరశెట్టి నాగరాజు,దారం శ్రీనివాస్,నెల్లుట్ల వెంకట్,తల్లాడ రామచంద్రయ్య, సోమా సురేష్,రావిరాల సురేందర్, సోమా హేమామాలిని,తోట అలేఖ్య ,గూడూరు నాగేశ్వరరావు,గుండా కిరణ్,గుండా సతీష్,మంచాల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

సూర్యాపేట (జనంసాక్షి):
ప్రతిభ ఉన్న నిరుపేద విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడంలో అక్షర ఫౌండేషన్ ముందు ఉంటుందని ఎస్ కెఆర్ కన్ స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ సంకినేని కృష్ణారావు ప్రశంసించారు.సూర్యాపేట జిల్లా, నూతనకల్ మండలం, లింగంపల్లి గ్రామానికి చెందిన మరిపల్లి ఉమ పరుగు పందెంలో జాతీయ స్థాయిలో ప్రథమ స్థానం, అంతర్జాతీయ స్థాయిలో 15 వ ర్యాంకు సాధించిన సందర్భంగా అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంకినేని కృష్ణారావు సహకారంతో ఆదివారం సంస్థ కార్యాలయంలో 20వేల రూపాయల చెక్ ను అందజేసి మాట్లాడారు.ఈ సందర్భంగా ఉమను ప్రత్యేకంగా అభినందిస్తూ భవిష్యత్తులో కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి మాతృభూమికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతనకల్ కు చెందిన, మట్టిలో మాణిక్యమైన ఉమ ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించిన వ్యాయామ ఉపాధ్యాయులు హనుమంతరావును అభినందించారు.త్వరలో సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాలకు వైకుంఠధామ వాహనాలు అందజేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అక్షర ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ యాస రాంకుమార్ రెడ్డి, అక్షర అధ్యక్షులు ఉప్పు నాగయ్య, రిటైర్డ్ పీడీ హనుమంతరావు, సొల్లేటి ఉపేంద్రాచారి, ఎలగందుల సుభాష్ చంద్రబోస్, పాల్వాయి వెంకన్న, జటంగి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## పిల్లలకు పోలియో చుక్కలు వేంచే బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలి

**మండల వైద్యాధికారి డా. ఆశ్రితా రెడ్డి**

**నూతనకల్ జూన్ 28 (జనంసాక్షి)**
మండల వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం అయిందని మండల వైద్యాధికారి డాక్టర్ ఆశ్రితా రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రం నూతనకల్ గ్రామపంచాయతీలో సర్పంచ్ మహేశ్వరం మల్లిఖార్జున్ తో కలసి పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేశారు.వారు మాట్లాడుతూ 0 నుండి 5 సంవత్సరాల పిల్లలకు తప్పకుండా పోలియో డ్రాప్స్ వేయించుకోవాలని తల్లిదండ్రులను కోరారు ఆదివారం 2465 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, డా.సందీప్, సిహెచ్ఓ చరణ్, జ్యోతి, అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ కార్తికేయ డిజిటల్ ఫ్లెక్స్ ప్రింటింగ్ వర్క్ షాప్ ను ప్రారంభించిన సర్పంచ్ ఉప్పల

**సంస్థాన్ నారాయణపురం. జూన్ 28. (జనంసాక్షి):**
సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నూతనంగా శ్రీ కార్తికేయ డిజిటల్ ఫ్లెక్స్, ప్రింటింగ్ వర్క్ షాప్ ను సంస్థాన్ నారాయణపురం గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఫ్లెక్స్ వర్క్ షాపు ప్రజలకు సరసమైన ధరలలో నాణ్యమైన ఫ్లెక్సీలను అందించాలని, కోరారు. ఈ నేపథ్యంలో షాప్ నిర్వాహకులు కైరంకొండ శీను, ధనుంజయ్ పాలకవర్గానికి శాలువా కప్పి సన్మానం చేసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, వార్డు మెంబర్లు మందుగుల బాలకృష్ణ, పందుల యాదయ్య గౌడ్, సూరపల్లి వెంకటేశం,చిలువేరు రమ్య శంకర్,సభావత్ రఘు నాయక్,సింగపంగా ప్రశాంతి రమేష్, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు ఎండి రహీం షరీఫ్, బద్దుల మురళి యాదవ్, మారగోని శంకర్ గౌడ్, విలేకర్ సింగం కృష్ణ,వడ్డేపల్లి శివప్రసాద్, యువజన కాంగ్రెస్ నాయకులు బానోతు కిరణ్ నాయక్, యువజన కాంగ్రెస్ కార్యదర్శి కొండ నవీన్ గౌడ్, వినుకొండ అజయ్, నీహాల్ తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అరెస్టులపై బీజేపీ ఆగ్రహం..

### ప్రశ్నిస్తారనే భయంతోనే కాంగ్రెస్ సర్కార్ నిరంకుశత్వం

**చండూరు, జూన్ 28 (జనంసాక్షి)**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నల్లగొండ జిల్లా పర్యటన నేపథ్యంలో, చండూరులో పోలీసులు బీజేపీ నాయకులను, కార్యకర్తలను ముందస్తు అరెస్టులు చేయడం పై స్థానిక బీజేపీ శ్రేణులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును కాలరాస్తూ.. అరెస్టులు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమని మండిపడ్డారు.ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తామనే భయం ?ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు హామీల వైఫల్యం ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా ఈ ప్రభుత్వం సరిగ్గా అమలు చేయలేదు. నిరుద్యోగుల కష్టాలు, రైతుల రుణమాఫీ, స్థానిక సమస్యలపై ఎక్కడ నిలదీస్తామోననే భయంతోనే సీఎం పర్యటనను అడ్డం పెట్టుకుని అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారని అన్నారు.గొంతు నొక్కలేరు: పోలీసుల నిర్బంధాలతో తమ గొంతు నొక్కలేరని, ప్రశ్నించే గొంతుకలను అణచివేయాలని చూస్తే భవిష్యత్తులో ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అక్రమ అరెస్టులు ఆపి, ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలకు అవకాశం ఇవ్వాలి. అరెస్ట్ చేసిన బీజేపీ నాయకులను, కార్యకర్తలను వెంటనే బేషరతుగా విడుదల చేయాలి.?ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజల పక్షాన బీజేపీ పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.



## ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి

**●పోలియో రహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత ●మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్**

**హుజూర్‌నగర్, (జనంసాక్షి):**
ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, "పోలియో రహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి వారి ఆరోగ్యాన్ని కాపాడాలి. తల్లి దండ్రులు ఎలాంటి అపోహలకు తావివ్వకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలి. ప్రజల్లో పోలియోపై పూర్తి అవగాహన పెరగాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ ఆరోగ్య శాఖ చేపడుతున్న ఈ మహత్తర కార్యక్రమానికి



ప్రజలందరూ సహకరించి విజయవంతం చేయాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి బూత్‌లో పోలియో చుక్కలు అందుబాటులో ఉన్నాయని, అర్హులైన ఒక్క చిన్నారి కూడా మిస్ కాకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ , కత్తి సతీష్ కుమార్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి, వార్డ్ కౌన్సిలర్లు చులవ నాగలక్ష్మిచందు, దగ్గుపాటి కవిత బాబురావు, మున్సిపల్ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలి

### మున్సిపల్ చైర్మన్ కొనతం చిన్న వెంకటరెడ్డి

**నేరేడుచర్ల జూన్ 28 (జనంసాక్షి) :**
పోలియో రహిత సమాజమే ప్రభుత్వ లక్ష్యమని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొనతం చిన్న వెంకటరెడ్డి అన్నారు. నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పున్న నాగినితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కొనతం చిన్న వెంకటరెడ్డి మాట్లాడుతూ, ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. డా. పున్న నాగిని మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని, ఏ చిన్నారి కూడా పోలియో చుక్కలు తీసుకోకుండా మిగిలిపోకూడదని రెండు రోజులపాటు ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి సర్వే చేసి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సందీప్ రెడ్డి, కమిషనర్ నాగరాజు మాట్లాడుతూ ప్రజలు తమ పరిసరాల్లోని ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కొనతం మంజులా రెడ్డి, బోలిశెట్టి లక్ష్మయ్య ,కొత్త లక్ష్మణ్, వైద్య ఆరోగ్య సిబ్బంది సల్వాది, శ్రీనివాస్, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వృక్షో రక్షతి రక్షితః..

### కానీ రక్షించాల్సిన వారే నరికేస్తే?"

అందించి, ఎండలో నీడనిస్తూ, పర్యావరణ సమతుల్యతను కాపాడే వృక్షాలను కాపాడాల్సిన వారే నరికివేస్తే ఇక వాటికి రక్షణ ఎక్కడ?ఒకవైపు ప్రభుత్వం లక్షలాది రూపాయలు ఖర్చు చేసి హరిత కార్యక్రమాల ద్వారా మొక్కలు నాటిస్తోంది. మరోవైపు ఎలాంటి అనుమతులు లేకుండా గ్రామ అధికారులే రోడ్డు విస్తరణ లేదా ఇతర కారణాలను చూపుతూ రాజారం?బచ్చోడు రహదారిపై ఉన్న చెట్లను నిర్దాక్షిణ్యంగా నరికివేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.
బస్సులకు లేదా వాహనాలకు కొమ్మలు అడ్డుగా ఉంటే వాటిని శాస్త్రీయంగా కత్తిరించాల్సింది పోయి, మొత్తం చెట్టునే నరికేయడం పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిధులతో పెరిగిన చెట్లను నరికే ముందు సంబంధిత శాఖల అనుమతులు తీసుకున్నారా? అసలు ఎవరి ఆదేశాలతో ఈ నరికివేత జరుగుతోంది? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒక చెట్టు కేవలం కలప కాదు... అది వందలాది మందికి ప్రాణవాయువు, పక్షులకు ఆశ్రయం, ప్రయాణికులకు నీడ. అలాంటి వృక్షాలను విచక్షణారహితంగా నరికివేయడం భవిష్యత్ తరాలపై అన్యాయం చేసినట్టేనని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం ఈ ఘటనపై వెంటనే విచారణ చేపట్టి, అనుమతులు లేకుండా చెట్లను నరికిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అభివృద్ధి అవసరమే... కానీ అది ప్రకృతిని నాశనం చేసేలా కాకుండా, పర్యావరణాన్ని కాపాడేలా ఉండాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.
"చెట్టును నరికితే కలప మాత్రమే వస్తుంది... చెట్టును కాపాడితే తరతరాలకు జీవం లభిస్తుంది."
"అభివృద్ధి పేరుతో వృక్షాలను నరికేయడం కాదు... ప్రకృతిని కాపాడుతూ అభివృద్ధిని సాధించడమే నిజమైన ప్రగతి."

## మర్రి కింద ముచ్చట్లు" పుస్తకావిష్కరణ



**తుంగతుర్తి జూన్ 28 (జనం సాక్షి)**
మండల కేంద్రంలోని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో మండల పరిధిలోని తూర్పుగూడెం గ్రామానికి చెందిన రచయిత గనగాని రాజు రచించిన "మర్రి కింద ముచ్చట్లు" పుస్తకాన్ని ఆదివారం సాహిత్య వేదిక ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. గ్రామీణ ప్రాంతాల్లో మనుషుల మధ్య జరిగే జీవనశైలి విధానాలన్నీ మర్రి కింద ముచ్చట్లు పుస్తకాల్లో వివరించడం గొప్ప విషయమని పలువురు కవులు, మేధావులు, రచయితలు అన్నారు. మాజీ ఎంపీపీ సీతయ్య మర్రిచెట్టుతో వినూత్నంగా రావడంతో అందరూ ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో సాహితి వేదిక అధ్యక్షుడు గుండగాని శ్రీనివాస్ గౌడ్, ఎన్ఆర్ఐ విజయ్ కుమార్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు, ఎంఈఓ బోయిని లింగయ్య, కవి రచయిత ఎర్ర హరికిషన్, ఎస్ఐ నాగరాజు, ఉపాధ్యాయులు రామలింగారెడ్డి, కృష్ణారెడ్డి, పురుషోత్తం, తాళ్లపల్లి సోమన్న, మల్లయ్య, గుండగాని రాములు గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.




## పోలియో రహిత సమాజ నిర్మించాలి

**వలిగొండ, జున్ 28 (జనంసాక్షి)**
పల్స్ పోలియో ప్రతి చిన్నారికి రక్షణ కవచనం అనిసర్పంచ్ ఏర్పుల వెంకటేశం, ఉపసర్పంచ్ అంబటి సాయికుమార్ అన్నారు. మండలంలోని వేముల కొండ గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మించాలంటే ఐదేళ్ల లోపు ఉన్న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. తల్లి దండ్రులు ఈ విషయంలో నిర్లక్ష్యం చేయకుండా తమ పిల్లలందరికీ తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్, అంగన్వాడి సిబ్బంది, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## చండూరులో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం

### ఐదేళ్లలోపు పిల్లలందరికీ చుక్కల మందు పంపిణి



**చండూరు, జూన్ 28 (జనంసాక్షి)**
చండూరు మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి హెచ్ సి) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాలలో ఐదేళ్లలోపు పిల్లలందరికీ వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులు రిబ్బన్ కట్ చేసి అధికారికంగా ప్రారంభించారు. ఒక్క (పిల్లవాడు) కూడా పోలియో చుక్కలు వేసుకోకుండా మిగిలిపోకూడదనే లక్ష్యంతో బస్టాండ్లు, ప్రధాన కూడళ్లలో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు. స్వచ్ఛందంగా తరలివచ్చి తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించిన తల్లిదండ్రులను అధికారులు అభినందించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో వంద శాతం లక్ష్యాన్ని పూర్తి చేసినట్లు వైద్యాధికారులు వెల్లడించారు.

## పల్స్ పోలియో విజయవంతం.. డాక్టర్ రామకృష్ణ

**కనగల్లు, జూన్ 28 (జనంసాక్షి)**
పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం అయినట్లు కనగల్ ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ గాదరి రామకృష్ణ తెలిపారు. మండల వ్యాప్తంగా 0.5 సంవత్సరాలు లోపు చిన్నారులు4450 ఉన్నట్లు వీరిలో ఆదివారం జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో4244 చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు వెల్లడించారు. ధర్వేశిపురం కేంద్రంలో డిఎంహెచ్వో డాక్టర్ రాహుల్ పాల్గొన్నారు. పోలియో చుక్కలు వేయించుకొని చిన్నారులకు సోమ, మంగళ వారాలలో వారిని గుర్తించి చుక్కలు వేనున్నట్లు ఆయన తెలియజేశారు. ఆయా కార్యక్రమాలలో డిప్యూటీ డి ఎం హెచ్ వ నగేష్ డిఎల్ఓ శంకర్, కనగల్ సర్పంచ్ నర్సింగ్ మురళీధర్ గౌడ్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.




## బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు

**మాడుగులపల్లి, జూన్ 28( జనంసాక్షి ):**
నల్గొండ జిల్లా కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన, నియోజకవర్గ స్థాయి అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల నేపథ్యంలో మాడుగులపల్లి మండలంలో పోలీసులు ముందస్తు అరెస్టుల పర్వం చేపట్టారుఎముఖ్యమంత్రి పర్యటనకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, నిరసనలు ఎదురుకాకుండా ఉండేందుకు శాంతిభద్రతల పరిరక్షణ చర్యల్లో భాగంగా స్థానిక భారత్ రాష్ట్ర సమితి ( బిఆర్ఎస్) ముఖ్య నాయకులను, మాజీ ప్రజాప్రతినిధులను పోలీసులు ఆదివారం తెల్లవారుజామునే ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు అరెస్ట్ అయిన వారిలో బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు పాలుట్ల బాబయ్య, నిమ్మల నవీన్ రెడ్డి, కందిమల్ల నరేందర్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ జేరిపోతుల రాములు గౌడ్, మాజీ సర్పంచులు సింగం శివ, గోవింద్ రెడ్డి, అఫ్జల్ తదితరులు ఉన్నారు పోలీసులు కొందరిని పోలీస్ స్టేషన్‌కు తరలించగా, మరికొందరిని వారి స్వగృహాల్లోనే గృహ నిర్బంధం (హౌస్ అరెస్ట్ ) చేశారు ప్రభుత్వ వైఫల్యాలపై ప్రతిపక్షాల నుండి నిరసనలు వ్యక్తమయ్యే అవకాశం ఉందన్న ఇంటెలిజెన్స్ సమాచారంతోనే ఈ ముందస్తు నిర్బంధాలు చేసినట్లు తెలుస్తోంది కాగా, శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కాలరాస్తూ ప్రభుత్వం అక్రమ అరెస్టులకు పాల్పడటం అప్రజాస్వామికమని, ఇలాంటి చర్యలతో ఉద్యమాలను ఆపలేరని బీఆర్ఎస్ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి మాడలపల్లి మండల మాల మహానాడు అధ్యక్షు డు జక్క నాగరాజుని కూడా ముందస్తు అరెస్టు చేశారు




## పోలియో రహిత సమాజమే లక్ష్యం

### హౌసింగ్ బోర్డ్ కాలనీలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్

### ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం తల్లిదండ్రుల బాధ్యత: పోత్నక్ ప్రమోద్ కుమార్

**భువనగిరి, జూన్ 28 (జనంసాక్షి)**
పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని పీసీసీ ప్రధాన కార్యదర్శి, పాలకుర్తి అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ పిలుపునిచ్చారు. భువనగిరి పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ 10వ వార్డు కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ తంగలపల్లి శ్రీవాణి రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోత్నక్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ, ఇప్పుడే పుట్టిన శిశువు నుంచి ఐదేళ్ల వయస్సు వరకు ఉన్న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని కోరారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వైద్య సిబ్బంది పోలియో కేంద్రాల్లో అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈరోజు కేంద్రానికి రాలేని పిల్లలకు వైద్య సిబ్బంది రేపు, ఎల్లుండి రెండు రోజుల పాటు ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలియో నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యమే విజయానికి కీలకమని పేర్కొంటూ, ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజూల వెంకటేశ్వర్లు, 10వ వార్డు కౌన్సిలర్ బింగి నరేష్, గుర్రాల శ్రీనివాస్, వార్డు అధ్యక్షుడు మొహమ్మద్ అమానతుల్లా, 26వ వార్డు కౌన్సిలర్ చీమల రాజు, మహమ్మద్ ఇలియాస్, మాటూరి బాలేశ్వర్, ఎం.ఎస్. రెడ్డి, పాలడుగు శేఖర్, ఉదయ్ రాజ్, వైద్య సిబ్బంది ఏఎన్ఎం హేమలత, నందిని తదితరులు పాల్గొన్నారు.





## ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి

### షేక్ నవీద్, 11 వ వార్డ్ కౌన్సిలర్

**దేవరకొండ, జూన్ 28(జనంసాక్షి)**
పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి తల్లిదండ్రులు తమ ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని దేవరకొండ మున్సిపాలిటీ 11 వ వార్డ్ కౌన్సిలర్ షేక్ నవీద్, పిలుపునిచ్చారు. పోలియోపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఆయన ఇంటింటికీ తిరిగి చిన్నారులకు పోలియో చుక్కలు వేయించడం ఎంతో అవసరమని వివరించారు. పోలియో చుక్కలు పూర్తిగా సురక్షితమైనవని, ప్రతి జాతీయ పోలియో కార్యక్రమంలో తప్పనిసరిగా పిల్లలకు వేయించాలని సూచించారు. మున్సిపాలిటీ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించడం తమ బాధ్యత అని తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు పోలియో నిర్మూలనలో భాగస్వాములు కావాలని, ఒక్క చిన్నారిని కూడా మిస్ కాకుండా పోలియో చుక్కలు వేయించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని కౌన్సిలర్ విజ్ఞప్తి చేశారు.

## బుక్ స్టాల్స్ నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**దేవరకొండ, జూన్ 28(జనం సాక్షి)**



ప్రైవేటు పాఠశాలల ప్రాంగణంలోనే బుక్ స్టాల్స్ ఏర్పాటు చేసి విద్యార్థుల తల్లిదండ్రులను అక్కడే పుస్తకాలు, యూనిఫాంలు, ఇతర విద్యా సామగ్రి కొనుగోలు చేయాలని ఒత్తిడి చేయడం సరికాదని బి ఆర్ ఎస్ వి దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు. నిబంధనలకు విరుద్ధమైతే సంబంధిత అధికార యంత్రాంగం వెంటనే విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. తల్లిదండ్రులకు తమకు నచ్చిన దుకాణంలో పుస్తకాలు, విద్యా సామగ్రి కొనుగోలు చేసే స్వేచ్ఛ ఉండేలా చూడాలని, పాఠశాల యాజమాన్యాలు బలవంతపు విక్రయాలకు పాల్పడకుండా జిల్లా విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా బుక్ స్టాల్స్ నిర్వహిస్తున్నట్లయితే వాటిని వెంటనే నిలిపివేసి, విద్యార్థులు మరియు తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## బిఎల్ఓ లకు ఐడి కార్డులు అందజేసిన బూత్ ఇంచార్జి దేవరుప్పుల ఐలయ్య

**తుర్కపల్లి జూన్ 28 (జనంసాక్షి)**



యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామంలో బూత్ నెంబర్ 68 గ్రామపంచాయతీ సంబంధించిన బిఎల్ఓ లకు ఐడి కార్డులను ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశానుసారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బూత్ ఇన్చార్జి దేవరుప్పల ఐలయ్య, గ్రామ సర్పంచ్ కర్రే మాధవి కరుణాకర్ గౌడ్ ,ఉపసర్పంచ్ ఉదయ్ రెడ్డి ,వార్డు సభ్యులు కొడపాక అక్షిత మహేష్, నాగరాజు ,కొడపాక నరసింహులు ,గ్రామ శాఖ అధ్యక్షులు వేముల దశరథ మహిళా గ్రామ శాఖ అధ్యక్షులు పిప్పర బోయిన అరుణ ,గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కొడపాక రాములు బిఎల్ఏ కొడపాక రాజు ,బి.ఎల్.ఓ నారాయణ స్వప్న గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి

# భరత్ భూషణ్ తివారి ఎన్‌కౌంటర్‌పై ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆందోళన

○"ఇది ఎన్‌కౌంటర్ కాదు... ముమ్మాటికీ హత్య" ?

○ ప్రజాసంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు మందడి ఇజ్రాయిల్ ఆరోపణ

**తిరుమలాయపాలెం జూన్ 27 (జనంసాక్షి)** బీహార్ రాష్ట్రంలోని భోజ్‌పూర్ జిల్లాకు చెందిన సోషల్ మీడియా కార్యకర్త భరత్ భూషణ్ తివారి ఎన్‌కౌంటర్ ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసింది. ఈ ఘటనపై ప్రజాసంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు మందడి ఇజ్రాయిల్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, "ఇది ఎన్‌కౌంటర్ కాదు... ముమ్మాటికీ కేంద్ర ప్రభుత్వ హత్య" అని ఆరోపించారు. ఈ సందర్భంగా మందడి ఇజ్రాయిల్ మాట్లాడుతూ, "ప్రజాస్వామ్య దేశంలో ప్రశ్నించే స్వరాలను తుపాకీ గుళ్లతో అణచివేయడం అత్యంత ప్రమాదకర పరిణామం. నీతిమాలిన రాజకీయాల కోసం భావి భారత పౌరులను ఎన్‌కౌంటర్ల పేరిట బలితీసుకోవడం ఆమోదయోగ్యం కాదు" అని విమర్శించారు.

### ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కాల్చి చంపేస్తారా..

భూషణ్ తివారి బీహార్‌లోని భోజ్‌పూర్ జిల్లాకు చెందిన సోషల్ మీడియా కార్యకర్తగా మంచి గుర్తింపు పొందారు. ఆ రాష్ట్రంలో ఏ సమస్య తలెత్తిన సోషల్ మీడియా వేదిక చేసుకుని ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వాన్ని నేరుగా ప్రశ్నించడమే తన ఉద్యోగంగా భావించి ఆ రాష్ట్రంలో ప్రజలు పడుతున్న అవస్థలను నది పరివాహక ప్రాంత వాసులు పడుతున్న ఇబ్బందులను వరదలు, నదీ కోత, స్థానిక ప్రజల సమస్యలు వంటి అంశాలపై సామాజిక మాధ్యమాల ద్వారా తరచూ నేరుగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ స్పందించేవారు ఇది నచ్చని ప్రభుత్వం తన దగ్గర తుపాకీ ఉంది అనే ఒక అభియోగంతో ఎన్కౌంటర్ చేయించడం ఎంతవరకు సమంజసం తప్పు చేస్తున్న ప్రభుత్వాలను ప్రజలకు అన్యాయం జరుగుతున్నప్పుడు యువ సమాజం లో యువకులు ప్రభుత్వాలను ప్రశ్నించడం నేరమా అందుకే ఈ ఎన్కౌంటర్ ఆ గ్రామస్తుల ఆందోళన అన్యాయంగా అక్రమంగా మాకు అండగా నిలబడ్డ యువకుడిని కాల్చి చంపాలని ఆ గ్రామస్తులు ఒక్క తాటిపై నిలిచి తివారికి అండగా నిలబడి ప్రశ్నిస్తున్నారు.

### ఎందుకు ఎన్‌కౌంటర్ జరిగింది?

పోలీసుల కథనం ప్రకారం, అక్రమ ఆయుధాల కేసులో ఆయనను అదుపులోకి తీసుకునే ప్రయత్నంలో పోలీసులపై కాల్పులు జరపడంతో ఎదురుకాల్పుల్లో మరణించినట్లు తెలిపారు. అయితే ఈ వాదనను భరత్ తివారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఖండిస్తూ, ఇది నకిలీ ఎన్‌కౌంటర్ అని ఆరోపిస్తున్నారు. నా కొడుకుకు ప్రశ్నించటమే తెలుసు గాని తుపాకులు అమ్ముకోవడం తెలవదని నేరుగా



ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకే నా బిడ్డను కాల్చి చంపారని ఆ తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు ప్రభుత్వాలను అన్యాయాలపై ప్రశ్నిస్తే ఇలా కాల్చి చెప్పడమేంటని ఆ కన్న తల్లిదండ్రులు ఇప్పుడు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు పోలీసులు ఇందుకు విరుద్ధంగా తాను నిజంగానే తుపాకుల అమ్మి వాడని ఒకవేళ అలా అమ్మితే చట్టాలు ఉన్నాయి కదా చట్టపరమైన చర్యలు తీసుకోవాలి గానీ ఇలా నేరుగా కాల్చే హక్కు పోలీసులకు ఎవరు ఇచ్చారు అని ప్రజాసంఘాల ఐక్యవేదిక ప్రశ్నిస్తుంది. ఈ ఘటనపై సమగ్ర న్యాయ విచారణ జరిపించి బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం హక్కున చేర్చుకోవాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ మందడి ఇజ్రాయిల్ డిమాండ్ చేశారు.

# పల్స్ పోలియోలో 95 శాతం లక్ష్యం పూర్తి

**ఎర్రగుంట పీహెచ్‌సీ పరిధిలో విజయవంతంగా కార్యక్రమం**

**24 బూత్‌ల ద్వారా 2,971 మంది చిన్నారులకు పోలియో చుక్కలు ? మిగిలిన వారికి నేడు ఇంటింటికీ సేవలు**

**అన్నపురెడ్డిపల్లి, జూన్ 28 (జనంసాక్షి)** ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) పరిధిలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. రెండు రూట్లుగా విభజించి 24 పోలియో బూత్‌లను ఏర్పాటు చేసిన వైద్యశాఖ అధికారులు, లక్ష్యంగా ఉన్న 3,146 మంది చిన్నారుల్లో 2,971 మందికి పోలియో చుక్కలు వేయడంతో 95 శాతం లక్ష్యాన్ని పూర్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ సైదులు ప్రత్యేక అధికారిగా పర్యవేక్షించారు. పోలియో చుక్కలు వేయించుకోని మిగిలిన చిన్నారులను సోమవారం ఇంటింటికీ వెళ్లి గుర్తించి చుక్కలు వేయనున్నట్లు వైద్య అధికారులు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ మనోజ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ (సీహెచ్‌ఓ) వాణి, పీహెచ్‌ఎన్ ఎస్తేర్ రాణి, హెల్త్ ఎడ్యుకేటర్ జయలక్ష్మి, హెల్త్ సూపర్‌వైజర్ ప్రకాశరావు, హెల్త్ అసిస్టెంట్ రామాదాసు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా ప్రజలు సహకరించాలని, ఇంటింటి సర్వేకు వచ్చే వైద్య సిబ్బందికి పూర్తి సహాయ సహకారాలు అందించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.





# అక్రమ అరెస్టులతో ప్రతిపక్షాల గొంతు నొక్కలేరు

**బి ఆర్ఎస్ పార్టీ అనుముల మండల అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు**

**హాలియా జనం సాక్షి జూన్ 28** అక్రమ అరెస్టులతో ప్రతిపక్షాల గొంతు నొక్కలేదని అనుముల మండలం



టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కూరాకు వెంకటేశ్వర్లు అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నల్లగొండ జిల్లా కేంద్రంలో సభ సందర్భంగా నాగార్జునసాగర్ నియోజకవర్గ కేంద్రం హాలియా పట్టణంలో ఈరోజు(28-6-2026) తెల్లవారుజాము నుండి అక్రమ అరెస్టులు అరెస్ట్ అయిన వారిలో సీనియర్ బిఆర్ఎస్ నాయకులు కూరాకుల వెంకటేశ్వర్లు యాదవ్, వర్ర వెంకటరెడ్డి, వడ్డే సతీష్ రెడ్డి, పగడోజు సైదాచారి, బొడ్డుపల్లి మురళి, పిల్లి వెంకట్ యాదవ్ మరియు మాల మహానాడు నియోజకవర్గ బాధ్యులు లకుమాల లింగయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, స్వేరో రాష్ట్ర కోకన్వీనర్ అనుముల సురేష్

## బిఎల్ఓ లకు ఐడి కార్డులు అందజేసిన బూత్ ఇంచార్జి దేవరుప్పుల ఐలయ్య

**తుర్కపల్లి జూన్ 28 (జనంసాక్షి)** యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామంలో బూత్ నెంబర్ 68 గ్రామపంచాయతీ సంబంధించిన బిఎల్ఓ లకు ఐడి కార్డులను ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశానుసారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బూత్ ఇన్చార్జి దేవరుప్పుల ఐలయ్య, గ్రామ సర్పంచ్ కర్రే మాధవి కరుణాకర్ గౌడ్ ,ఉపసర్పంచ్ ఉదయ్ రెడ్డి ,వార్డు సభ్యులు కొడపాక అక్షిత మహేష్, నాగరాజు ,కొడపాక నరసింహులు ,గ్రామ శాఖ అధ్యక్షులు వేముల దశరథ మహిళా గ్రామ శాఖ అధ్యక్షులు పిప్పర బోయిన అరుణ ,గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కొడపాక రాములు బిఎల్ఎ కొడపాక రాజు ,బి.ఎల్.ఓ నారాయణ స్వప్న గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోట్లలో అప్పులు ఎగవేత..

○ ఫోన్ లు స్విచ్ ఆఫ్..○ మనుషులు అవుట్ ఆఫ్..

○ బాధితులకు మూడ్ ఆఫ్..

**భద్రాచలం జూన్ 28 (జనంసాక్షి)** భద్రాచలంకు చెందిన ఓ కాంట్రాక్టర్ కోట్లలో అప్పులు చేసి ఫోన్లు స్విచ్చాప్ చేసి కుటుంబంతో కలిసి అందుబాటులో లేకుండా వెళ్లిన ఘటన భద్రాచలంలో జరిగింది. పట్టణంలో గ్రామ పంచాయతీ సీసీ రోడ్ల వేస్తూ కాంట్రాక్టర్‌గా, ట్రావెల్ బస్సులు, వివిధ లారీలు, వాహనాలను నిర్వహించే సదరు వ్యక్తి, ఆయన కుటుంబ సభ్యులు ఆదివారం ఉదయం నుంచి కనిపించడం లేదని, ఇంటికి వెళ్లిన తాళాలు వేసి ఉన్నట్లు అప్పులు ఇచ్చిన బాధితులు ఆందోళన చెందుతున్నారు. చింతూరు, దుమ్ముగూడెం, భద్రాచలం, సారపాకల్లో పలువురి వద్ద అధిక మొత్తంలో అప్పులు చేసి ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయినట్లు తెలుస్తోంది. అలాగే భద్రాచలంకు చెందిన ఓ ప్రజాప్రతినిధి సైతం అధిక మొత్తంలో అప్పు ఇచ్చినట్లు సమాచారం. భద్రాచలంలో గోళ్లగట్ట రోడ్డులో నివాసం ఉండే సదరు కాంట్రాక్టర్ ఇంటికి ఉదయం నుంచి తాళాలు వేసి ఉండటంతో అప్పులు ఇచ్చిన వారు ఇంటికి వచ్చి ఆరాతీయడంతో పాటు తాళాలు వేసి ఉండటంతో కొందరు వారి సమీప బంధువులకు సైతం ఫోన్లు చేసినట్లు వినికడి. కాగా సదరు కాంట్రాక్టర్ ఐపీ దాఖలకు సిద్ధమవుతున్నట్లు సామాజిక మాధ్యమాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది.

## బైకు అదుపుతప్పి యువకుడు మృతి

**హాలియా జంసాక్షి జూన్ 28**



బైకు అదుపుతప్పి యువకుడు మృతిచెందిన సంఘటన హాలియాలో చోటుచేసుకుంది . హాలియా ఎస్ఐ సాయి ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం తెలిపి వివరాల ప్రకారం మిర్యాలగూడకు చెందిన నల్ల రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, నల్ల సుధీర్ (46) మోటార్ సైకిల్‌పై హాలియా వైపు వెళ్తుండగా ప్రమాదం చోటుచేసుకున్నట్లు తెలిసింది. కుటుంబ సభ్యులు అతడిని నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు మృతి చెందినట్లు నిర్ధారించారు నల్ల రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి . ప్రమాదం ఎలా జరిగిందన్న అంశంపై సీసీ ఫుటేజ్, సాక్ష్యాలు, సాంకేతిక ఆధారాల ఆధారంగా దర్యాప్తు నిర్వహించినట్లు తెలిపారు.



# మళ్లీ తిరిగి వచ్చిన పెద్దపులి

**అశ్వరావుపేట జూన్ 28,(జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలో మరోసారి పెద్దపులి అలజడి సృష్టిస్తోంది. రాష్ట్ర సరిహద్దుల్లోని గుబ్బల మంగమ్మ ఆలయం, గోగులపూడి, కావడిగుండ్ల అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తున్నట్టు అటవీ సిబ్బంది గుర్తించారు. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో ఈ ప్రాంతంలో సంచరించి పదుల సంఖ్యలో పశువులను చంపి అల్లకల్లోలం సృష్టించిన పెద్దపులికి రేడియో సిగ్నల్ కాలర్ అమర్చి అభయారణ్యంలోకి దారి మళ్లించారు. అరణ్యంలోకి వెళ్లిన పెద్దపులి మళ్లీ వెనక్కి వచ్చినట్లుగా అధికారులు గుర్తించారు. కావడి గుండ్ల అటవీ ప్రాంతానికి సమీప గ్రామాలను అటవీ సిబ్బంది అప్రమత్తం చేశారు



పెద్దపులి సంచరిస్తున్నందున అప్రమత్తంగా ఉండాలని ఒంటరిగా అడవికి గాని వ్యవసాయ పనులకు గాని వెళ్ళవద్దని పశువులను దగ్గరలో ఉంచుకోవాలని మైక్ ద్వారా అనౌన్స్ చేస్తున్నారు. గుబ్బల మంగమ్మ దేవాలయానికి రెండు మూడు కిలోమీటర్ల దూరంలోనే పులి సంచరిస్తూ ఉండటంతో అమ్మవారి దర్శనం పై ఆంక్షలు విధించారు అటవీ సిబ్బంది పర్యవేక్షణలో మాత్రమే అడవిలో దర్శనానికి అనుమతిస్తున్నారు.



జనావాసాల మధ్యకు వచ్చిన పెద్దపులి మళ్లీ అభయారణ్యంలోకి వెళ్లే వరకు జాగ్రత్తగా ఉండాలని స్థానికులను అప్రమత్తం చేస్తున్నారు.





## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న నోరి దత్తాత్రేయుడు

**భద్రాచలం జూన్ 28 (జనంసాక్షి)**

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారిని పద్మభూషణ్ అవార్డు గ్రహీత, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. నోరి దత్తాత్రేయుడు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అలాగే దాసాంజనేయస్వామి వారిని, లక్ష్మీ తాయారు అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం బేడా మండపంలో దత్తాత్రేయుడు దంపతులకు వేద ఆశీర్వచనం కార్యక్రమం నిర్వహించారు. అలాగే దేవస్థానం తరపున తీర్ధ ప్రసాదాలను దేవస్థానం ఈవో కె.దామోదర్‌రావు అందజేశారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు

### సర్పంచ్ మందా నాగరాజు

**బూర్గంపహాడ్ జూన్ 28 (జనంసాక్షి)**



చిన్నారుల నిండు జీవితానికి పల్స్ పోలియో రెండు చుక్కలు ఎంతో అవసరమని బూర్గంపహాడ్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మందా నాగరాజు అన్నారు. చిన్నారుల ఆరోగ్యకర మైన భవిష్యత్తు కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా బూర్గంపహాడ్ ప్రధాన కూడలిలో, అంగన్‌వాడీ కేంద్రంలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక సర్పంచ్ మందా నాగరాజు చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేసి కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల లోపు ఉన్న ప్రతి ఒక్క చిన్నారికి తల్లిదండ్రులు తప్ప నిసరిగా పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. అలాగే, పిల్లల శారీరక, మానసిక ఉల్లాసానికి, వారి ఎదుగుదలకు ఆటపాటలు ఎంతో దోహదపడతాయని ఆయనన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆటల ద్వారా విద్యను అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన ఎం ఎల్ ఏ రాగమయి

**పెరవల్లి జూన్ 28(జనంసాక్షి)**



పెనుబల్లి మండలం వి ఎం బంజర్ ఆర్ టి సి బస్టాండ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన పల్స్ పోలియో బూత్‌ను సత్తుపల్లి ఎం ఎల్ ఏ మట్టా రాగమయ ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా 0?5 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు. బస్సుల్లో ప్రయాణిస్తున్న చిన్నారులకు కూడా పోలియో చుక్కలు అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టారు. రాగమయ స్వయంగా బస్సులు ఎక్కి ప్రయాణిస్తున్న చిన్నారులకు తన చేతుల మీదుగా పోలియో చుక్కలు వేయడం జరిగింది.ఈ సందర్భంగా పీహెచ్ సి లంకసాగర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సి. హెచ్. కిరణ్ కుమార్ మాట్లాడుతూ, పల్స్ పోలియో కార్యక్రమం మొదటి రోజు పెనుబల్లి మండలంలోని 60 బూత్‌లలో వ్యాక్సినేషన్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడిందన్నారు. మండలంలో 0?5 సంవత్సరాల వయస్సు గల మొత్తం 4,648 మంది పిల్లలు ఉండగా, వారిలో 4,376 మంది పిల్లలకు మొదటి రోజే పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు. దీంతో మొదటి రోజునే 94.1 శాతం మంది అర్హులైన చిన్నారులకు పోలియో చుక్కలు అందించినట్లు తెలిపారు. మిగిలిన పిల్లలకు ఇంటింటి సర్వే ద్వారా పోలియో చుక్కలు వేయించి 100 శాతం లక్ష్యాన్ని సాధించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.కార్యక్రమం లో వి ఎం బంజర్ సర్పంచ్ భూక్య ప్రసాద్, రాజబోయిన కోటేశ్వరరావు, గోగినేని రమేష్, మేక తోటి కాంతయ్య, మిట్టపల్లి కిరణ్ కుమార్, ఆచంటి శ్రీనివాసరావు, వంగా నిరంజన్ గౌడ్, పిహెచ్ సి వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.



## పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి

### ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్

**భద్రాచలం జూన్ 28 (జనంసాక్షి)**

ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, వారికి భవిష్యత్తులో అంగవైకల్యం కలగకుండా తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. భద్రాచలంలో ఆదివారం సెయింట్ పాల్ హైస్కూల్లో జాతీయ పోలియో నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఆయన పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలియో ఒక వైరస్ వ్యాధి అని, దానిని చిన్నతనంలోనే నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ పోలియో డ్రాప్స్ పిల్లలకు వేయించాలని కోరారు. అంగవైకల్యం రాకుండా ఉండేందుకు పోలియో డ్రాప్స్ కాపాడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఎంహెచ్వో సైదులు, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ శ్రీధర్, పాయం శ్రీనివాస్, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడి వర్కర్లు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న చత్తీస్గడ్ మంత్రి కశ్యప్, త్రిదండి దేవనాధ రామానుజ జీయర్‌స్వామి.

**భద్రాచలం జూన్ 28 (జనంసాక్షి)**

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారిని చత్తీస్గడ్ రాష్ట్ర అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి కేదార్ కశ్యప్ ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అదేవిధంగా స్వామి వారిని త్రిదండి దేవనాధ రామాను జీయర్ స్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.





## ఎన్యుమరేషన్ ఫారాలపై ఓటర్లకు అవగాహన కల్పించాలి

### సబ్ కలెక్టర్ మ్యనాల్ శ్రేష్ట

**భద్రాచలం జూన్ 28 (జనంసాక్షి)**

ఓటర్ల జాబితా పారదర్శకత కోసం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో బిఎల్వోలు ఇంటింటికి తిరిగి ఎన్యుమరేషన్ ఫారములు అందించేటప్పుడు ఓటర్లకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని భద్రాచలం నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, భద్రాచలం సబ్ కలెక్టర్ మ్యనాల్ శ్రేష్ట బూత్ లెవల్ అధికారులు, సూపర్వైజర్లకు సూచించారు. ఆదివారం నాడు భద్రాచలం మండలంలోని మెడికల్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, గొల్ల బజార్, ఏఎస్ఆర్ కాలనీ లోని పోలింగ్ స్టేషన్ పరిధిలో సబ్‌కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పర్యటించి బీఎల్వో, సూపర్‌వైజర్లతో కలిసి ఓటర్లను కలిసారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి బిఎల్వో, సూపర్వైజర్లు ఎన్యుమరేషన్ ప్రక్రియ చాలా పగడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎన్యుమరేషన్ ఫారాలు పూరించేటప్పుడు తప్పులు లేకుండా చూడాలన్నారు. సంబంధిత పోలింగ్ స్టేషన్ పరిధిలోని ఓటర్ల కుటుంబ సభ్యుల వివరాలను ఎన్యుమరేషన్ ఫారంలలో పూరించేటప్పుడు ఓటరు పూర్తి వివరాలు తప్పులు లేకుండా వ్యక్తికి సంబంధించిన పూర్తి ఆధారాలు బిఎల్వోలకు చూపించి పేర్లు నమోదు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్వోలు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకోసం బతుకమ్మ ఆడిన మహిళలు

**వలిగొండ, జూన్ 28 (జనంసాక్షి)**



మండలంలోని గోలిగూడెం గ్రామంలో వర్షాలు కురవాలని కోరుతూ గ్రామంలోని మహిళలు బిందెలతో నీరు తెచ్చి గ్రామదేవతలకు జలాభిషేకం చేసి. వాన దేవుడా వానలు కురిపించు దేవుడా అంటూ బతుకమ్మ ఆడారు. అప్పులు చేసి పంటలు సాగు చేశామని, తమ ఇబ్బందులను తొలగించి వర్షాలను కురిపించాలని వరుణ దేవుని వేడుకున్నారు.

## సమితి సింగారం ప్రజా సంతను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

### రైతులు పండించిన కూరగాయలను అతి తక్కువ ధరలకే విక్రయం

**మణుగూరు, జూన్ 28 (జనంసాక్షి):** మేజర్ గ్రామపంచాయతీలో ప్రజలకు అందుబాటులో కూరగాయల సంత ఏర్పాటు చేయడం అభినందనీయమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం సాయంత్రం మణుగూరు మండలంలోని అశోక్ నగర్ నూతనంగా ఏర్పాటు చేసిన సంత ను ప్రారంభించారు. అనంతరం తోటకూర టమాటా మామిడి పండ్లు కొనుగోలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొట్ట మొదటిసారి సమితి సింగారం గ్రామ పంచాయతీ పరిధిలో సంత స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని అన్నారు. ముఖ్యంగా రైతులు పండించిన స్వచ్ఛమైన కాయ కూరలు తాజా పండ్లు అతి తక్కువ ధరలకే లభిస్తాయని అన్నారు. దాదాపుగా 200 దుకాణాలకు దరఖాస్తులు రావడం చాలా సంతోషకరమని అన్నారు. రోడ్డుకు ఇరువైపుల దుకాణ దారులకు వర్ష కాలంలో ఇబ్బంది కలగకుండా సిమెంట్ తో శ్వాస్వత పరిష్కారం చేస్తామని అలాగే మౌలిక సదు పాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అటు అమ్మకం దారులకు ఇటు కొనుగోలు దారులకు గ్రామ పంచాయతీకి ఆదాయ వనరులు పెరుగుతాయని ఆన్నారు. ఈ కార్యక్రమంలో సమితి సింగారం సర్పంచ్ కల బోయిన మాధవరావు ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ వార్డు మెంబర్లు,మండల అధ్యక్షుడు పిరినాకి నవీన్,కాంగ్రెస్ నాయకులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ ముద్దుబిడ్డ పి.వి. నరసింహారావుకు ఘన నివాళులు

**ఖమ్మం కార్పొరేషన్, జూన్ 28( జనంసాక్షి )** తెలంగాణ ముద్దుబిడ్డ, బహుభాషా కోవిదుడు, భారత మాజీ ప్రధానమంత్రి పి.వి. నరసింహారావు 105వ జయంతి సందర్భంగా ఖమ్మం ఆర్ ఆ బీ గెస్ట్ హౌస్ వద్ద ఏర్పాటు చేసిన పి.వి. విగ్రహానికి నివాళులర్పించే కార్యక్రమం ఖమ్మం అర్బన్ డిసిసి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దీపక్ చౌదరి మాట్లాడుతూ, దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో ఉన్న సమయంలో బంగారాన్ని కుదువ పెట్టి దేశాన్ని నడిపించాల్సిన పరిస్థితి ఏర్పడిందని గుర్తుచేశారు. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో తన అసాధారణ మేధస్సుతో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టి, మైనార్టీ ప్రభుత్వాన్ని ఐదేళ్ల పాటు సమర్థవంతంగా నడిపి దేశ ప్రజల ప్రశంసలు పొందిన ధీరోదాత్త నాయకుడు పి.వి. నరసింహారావు అనికొనియాడారు. నేడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశం మూడో స్థానానికి చేరువ కావడానికి పునాది నాడు పి.వి. వేసిన ఆర్థిక సంస్కరణలేనని పేర్కొన్నారు. అలాగే విద్య, వైద్య రంగాల్లో ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూడటానికి కారణం కూడా పి.వి. నాటిన



అభివృద్ధి విత్తనాలేనని వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వై. హనుమంతరావు, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ ఖాదర్ బాబా, డీసీసీ ఖమ్మం కార్పొరేషన్ ఉపాధ్యక్షులు మరియు బ్రాహ్మణ సంఘ నాయకులు కోసూరి ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు వడ్డెబోయిన నరసింహారావు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, తోట వీరభద్రం, మందడపు మనోహర్, పాలకుర్తి నాగేశ్వరరావు, ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు నరాల నరేష్, మోహన్ నాయుడు, ఓబీసీ సెల్ ఛైర్మన్ బాణాల లక్ష్మణ్, బ్రాహ్మణ సంఘ నాయకులు పలివెల సుబ్బారావు, చకిలం జనార్దన్ రావు, గెంటేల శ్రీనివాసరావు, విన్నకోట సంతోష్, కొలిపాక అన్నపూర్ణ, ఏడునూతల ప్రభాకర్, ముజీబ్, ప్రధాన కార్యదర్శి బడే సాహెబ్, కార్యదర్శులు కల్వల శ్రీనివాస్, కోనేటి నారాయణ, పత్తికొండ శ్రీనివాసరావు, సంపటం శ్రీనివాసరావు, దామ స్వరూప్, గొడవర్తి శ్రీనివాసరావు, దారుమళ్ళ భాస్కరరావు, దేవర వెంకన్న, ఉపేందర్, జోగు పత్తి, ఎలగొండ శ్రీను, తోళ్ల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.




# వర్గ పోరాటాల ద్వారానే మార్పు సాధ్యం

**ఖమ్మం కార్పొరేషన్, జూన్ 28(జనంసాక్షి):** సమాజంలో అసమానతలు, దోపిడీ, పేదరి కానికి శాశ్వత పరిష్కారం వర్గ పోరాటాల ద్వారానే సాధ్యమవుతుందని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ప్రజల ఐక్య ఉద్యమాలే సామాజిక మార్పుకు పునాది అని అన్నారు. ఖమ్మం డివిజన్ రాజకీయ శిక్షణ తరగతుల మూడో రోజు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎస్.నవీన్ రెడ్డి అధ్య క్షతన జరిగిన శిక్షణ తరగతులల్లో ఆయన మాట్లాడుతూ, పెట్టుబడిదారీ విధానాలు ప్రజలపై భారాలు మోపుతూ కార్మిక, కర్షక వర్గాల హక్కులను హరిస్తున్నాయని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి వర్గ చైతన్యాన్ని పెంపొందిస్తూ పోరాటాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్ మాట్లాడుతూ, దేశంలో ఓటుహక్కును బలహీనపరిచే విధంగా జరుగుతున్న చర్యలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని అన్నారు. ఓటరు జాబితాల మార్పులు, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత లోపించడం వంటి పరిణామాలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రతి పౌరుడి ఓటుహక్కును పరిరక్షించడం ప్రజాస్వామ్య శక్తులందరి బాధ్యత అని అన్నారు. ప్రజాస్వామ్య హక్కులు, రాజ్యాంగ విలువలు, సామాజిక న్యాయ పరిరక్షణ కోసం ప్రజలను సమీకరించి ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని, ఓట్లు పై జరుగుతున్న సర్వే లో పార్టీ కార్యకర్తలందరూ పాల్గొని ఓటు హక్కు ను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు షేక్ మీరాసాహెబ్, ఎం.ఏ. జబ్బార్, మండల కార్యదర్శులు బత్తిని ఉపేందర్, బొడపట్ల సుదర్శన్, షేక్ నాగులు మీరా, పత్తిపాక నాగసులోచనతో పాటు ఖమ్మం నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు, మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజ నిర్మాణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## మున్సిపల్ ఛైర్మన్ ధారావత్ మోహన్ నాయక్

**కల్లూరు జూన్ 28(జనంసాక్షి)** పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కల్లూరు మున్సిపాలిటీ ఛైర్మన్ ధారావత్ మోహన్ నాయక్ పేర్కొన్నారు. నిండు జీవితానికి రెండు చుక్కలు పోలియో ఆదివారం కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కల్లూరు మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో బస్టాప్ సెంటర్లో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రంలో మున్సిపల్ ఛైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, ఏఎంసీ ఛైర్మన్ భాగం నీరజాదేవి ప్రభాకర్ చౌదరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొట్రు అర్జున్ రావు, పట్టణ అధ్యక్షులు షేక్ ఉస్మాన్ తదితరులతో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ జీరో నుంచి ఐదేళ్ల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదే విధంగా కల్లూరు పట్టణంలో గల నూతన కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో కల్లూరు మున్సిపాలిటీ కౌన్సిలర్లు ఉబ్బన రాంబాబు, దాసరి సుధారాణి, కనపర్తి శ్యామల పాల్గొని ఆశ వర్కర్లు వైద్య సిబ్బందితో కలిసి ఐదేళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు



వేశారు. మండల వ్యాప్తంగా జరిగిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం అయింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది, ఏఎన్ ఎంలు ఆశా వర్కర్లు అంగనవాడి టీచర్లు, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులునాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రుగొండలో ఘనంగా పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం ప్రారంభం

చంద్రుగొండ, జూన్ 28 (జనంసాక్షి):
దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం చంద్రుగొండ మండలంలోని అయ్యన్నపాలెం ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి మెడికల్ ఆఫీసర్ డా. రాము, సీహెచ్‌వో హరికృష్ణ, ఏఎన్‌ఎంలు భాగ్యలక్ష్మి, రాధ, ఆశా కార్యకర్తలు రుక్మిణి, లక్ష్మి, ఉపసర్పంచ్ రామకృష్ణ, తుమ్మలపల్లి సురేష్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ, 0 నుంచి 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని, పోలియో రహిత భారతదేశ నిర్మాణంలో ప్రతి కుటుంబం భాగస్వామ్యం కావాలని కోరారు. ఒక్క చిన్నారి కూడా చుక్కలు వేయించకుండా మిగిలిపోకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం డా. రాము, సీహెచ్‌వో హరికృష్ణ చంద్రుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ప్రతి అర్హత గల చిన్నారికి పోలియో చుక్కలు అందేలా సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. చంద్రుగొండ పీహెచ్‌సీ పరిధిలో మొత్తం 26 పల్స్ పోలియో బూతులు ఏర్పాటు చేయగా, 0 నుంచి 5 సంవత్సరాల లోపు 2,529 మంది చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు వైద్యాధికారులు తెలిపారు.



# పోలియో రహిత సమాజం మనందరి బాధ్యత

## పల్స్ పోలియో కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత

**మధిర, జూన్ 28 (జనంసాక్షి):** రేపటి సమాజ నిర్మాతలు నేటి బాలలే,అటువంటి చిన్నారుల బంగారు భవిష్యత్తుకు భరోసా కల్పించడం మనందరి బాధ్యత అని మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత పిలుపునిచ్చారు. ఆదివారం మధిర మున్సిపాలిటీ పరిధి ఇల్లిందలపాడులో పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన అవగాహన సభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ? ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రపంచ దేశాలన్నీ పోలియో రహిత సమాజం కోసం కృషి చేస్తున్నాయి. మన దేశంలో కూడా ఈ లక్ష్యాన్ని వంద శాతం సాధించేందుకు ప్రభుత్వం పకడ్బందీగా పల్స్ పోలియో కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా 0 నుండి 5 ఏళ్ల లోపు వయస్సు గల ప్రతి బిడ్డకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి అన్నారు. ఏ ఒక్క బిడ్డ కూడా చుక్కలు వేయించుకోకుండా మిగిలిపోకూడదు, పట్టణంలోని ప్రతి గడపకూ మన సిబ్బంది చేరుతున్నారు. తల్లిదండ్రులు తమ బిడ్డకు గతంలో చుక్కలు వేయించినప్పటికీ, ఈసారి కూడా తప్పనిసరిగా కేంద్రాలకు తీసుకువచ్చి చుక్కలు వేయించాలి అన్నారు. శారీరక, మానసిక దృఢత్వం ఉన్న బాలలే రేపటి ఉత్తమ పౌరులుగా ఎదుగుతారు. పోలియో వంటి వ్యాధులు దరిచేరకుండా చూడటం ద్వారా మనం వారికి ఆరోగ్యకరమైన భవిష్యత్తును



బహుమతిగా ఇవ్వవచ్చు అని తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమం కేవలం ఆరోగ్య శాఖ బాధ్యత మాత్రమే కాదు, ఇది ఒక సామాజిక బాధ్యత. ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, వార్డు కౌన్సిలర్లు మరియు ప్రజలందరూ సమన్వయంతో పనిచేసి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు సామినేని రామనాథం, సూర్యదేవర కోటేశ్వరరావు, కౌన్సిలర్ బెజ్జం రాజు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# డ్యూటీలకు రాని గ్రామపంచాయతీ కార్యదర్శి..!

## చుట్టాన్ని ఏరి కోరి తెచ్చుకున్న అధికారి..?
## పోస్టింగ్ కోసం జిల్లా స్థాయిలో పైరవీలు..?
## విధులకు రాకున్నా హాజరు నమోదు చేస్తున్నారా..?










**మర్రిగూడ, జూన్ 28 (జనంసాక్షి)**
నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శి వ్యవహారం ప్రస్తుతం మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. సదరు కార్యదర్శి తరచూ విధులకు గైర్హాజరవ ్తున్నప్పటికీ, హాజరు పట్టికలో మాత్రం క్రమం తప్పకుండా హాజరైనట్లు నమోదు అవుతున్నారనే ఆరోపణలు గ్రామస్థుల నుంచి వినిపిస్తున్నాయి.గ్రామపంచాయతీ కార్యాలయానికి ప్రజలు వివిధ పనుల నిమిత్తం వచ్చిన సమయంలో కార్యదర్శి అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జనన, మరణ ధృవపత్రాలు, పన్నుల చెల్లింపులు, పారిశుద్ధ్య నిర్వహణ, అభివృద్ధి పనుల పర్యవేక్షణ వంటి అనేక అంశాలు ప్రభావితమవుతున్నాయని పేర్కొంటున్నారు.ఇదిలా ఉండగా, సదరు కార్యదర్శిని ప్రత్యేకంగా లెంకలపల్లి గ్రామానికి నియమించేందుకు జిల్లా స్థాయిలో విస్తృతంగా పైరవీలు జరిగినట్లు గ్రామంలో ప్రచారం జరుగుతోంది. ఒక మండల స్థాయి అధికారి తనకు అత్యంత సన్నిహిత బంధువైన కార్యదర్శిని ఈ గ్రామానికి తీసుకురావడానికి జిల్లా స్థాయి అధికారులను ఆశ్రయించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో ఓ జిల్లా స్థాయి అధికారి కూడా కీలక పాత్ర పోషించినట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా, విధులకు హాజరు కాకపోయినా హాజరు నమోదు కావడం వెనుక ఉన్నతాధికారుల సహకారం ఉందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బయోమెట్రిక్ హాజరు నమోదు, కార్యాలయ సందర్శన రిజిస్టర్లు, విధుల నిర్వహణ వివరాలను సమగ్రంగా పరిశీలిస్తే అసలు విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు.ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి, గ్రామపంచాయతీ కార్యదర్శి నియామక ప్రక్రియ, విధుల నిర్వహణ, హాజరు రికార్డులపై సమగ్ర విచారణ జరిపి, నిజానిజాలు వెలికితీసి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# కామినేని సహకారంతో ఉచిత వైద్య శిబిరం



**సంస్థాన్ నారాయణపురం. జూన్ 28. ( జనం సాక్షి):**
యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కోతులాపురం గ్రామంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో కామినేని వారి సౌజన్యంతో గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కురిమిద్ద వినోద శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కురుమిద్ద వినోద శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ఎంతో అవసరం అని అన్నారు. కామినేని ఆసుపత్రి యజమాన్యం సామాజిక బాధ్యతగా ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజలు చిన్న చిన్న అనారోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించి అవసరమైన పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ ఆరోగ్య శిబిరంలో వైద్యులు రోగులను పరీక్షించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. రక్తపోటు, మధుమేహం, తదితర వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య సేవలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరసింహ, వార్డు సభ్యులు, కామినేని ప్రతినిధులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ రసాయనాల కోసం రామ్‌కో సిమెంట్స్ హార్డ్ వర్కర్

## హార్డ్ వర్కర్ పేరిట అందుబాటులో పలు రకాల ఉత్పత్తులు



**సూర్యాపేట (జనంసాక్షి):**
సూర్యాపేట పట్టణంలో రామ్‌కో సిమెంట్ ను ఆదరిస్తున్న వినియోగదారులకు,తాపీ మేస్త్రిలకు, డీలర్లకు ప్రతి ఒక్కరికి రామ్‌కో సిమెంట్స్ సీనియర్ మార్కెటింగ్ మేనేజర్ శరవణన్ ధన్యవాదాలు తెలిపారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని అంతటి విజయ ఫంక్షన్ హాల్‌లో రామ్‌కో సిమెంట్స్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భం గా పలువురు తాపీ మేస్త్రీ సంఘం నాయకులను ఘనంగా సన్మానించారు.డివిజన్ తాపి మేస్త్రి సంఘం అద్యక్షులు రెబల్ శ్రీను మాట్లాడుతూ రామ్ కో సిమెంట్ యాజమాన్యం తాపీ మేస్త్రీలకు వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడంతో పాటు సన్మానించడం పట్ల సంతోషంగా ఉందన్నారు.సూర్యాపేటలో తల్లాడ గోపయ్య మొట్టమొదట డీలర్ గా రామ్‌కో సిమెంట్ అమ్మారని, ఘనంగా నివాళులు అర్పించారు.రామ్‌కో సిమెంట్స్ వారు నిర్మాణ రసాయనాల కోసం నూతనంగా హార్డ్ వర్కర్ పేరిట ఆవిష్కరించిన వివిధ రకాల ఉత్పత్తులను ప్రదర్శించారు.రామ్‌కో సిమెంట్స్ ను ప్రస్తుతం వెంకటస్వామి రాజా,అభినవ్ రాజా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీలర్లు తల్లాడ వెంకటేశ్వర్లు ,మొరిశెట్టి సంతోష్ కుమార్, వీర్లపాటి శ్రీనివాస్, కడారి వెంకన్న, సేల్స్ టీమ్ శివప్రసాద్, రాజశేఖర్, సునీల్, సురేష్, బాలకృష్ణ, శర్వానంద్, శివ ,శంకర్,నాయకులు అంజయ్య, నాగన్న, కోట శ్రవణ్, పగిళ్ల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో దళిత కాలనీలు

## వ్య. కా. సం. రాష్ట్ర సహాయ కార్యదర్శి జల్లెల పెంటయ్య
## కాలనీ ఏర్పడి 50 ఏళ్లైనా తప్పని డ్రైనేజీ కష్టాలు



**రామన్నపేట, జూన్ 28 (జనంసాక్షి):**
దేశం శాస్త్ర సాంకేతిక రంగాలలో దూసుకుపోతున్నా, దళిత కాలనీలు మాత్రం నేటికీ కనీస మౌలిక వసతులకు నోచుకోక అభివృద్ధికి ఆమడ దూరంలో కొట్టుమిట్టాడుతున్నాయని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జల్లెల పెంటయ్య అన్నారు. ఆదివారం మండలంలోని నీర్నేముల గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దళిత కాలనీలలో సర్వే నిర్వహించి పలు సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత కాలనీలు ఏర్పడి దాదాపు 50 ఏళ్లు గడుస్తున్నా, నేటికీ ఇక్కడ సరైన డ్రైనేజీ (మురుగునీటి పారుదల) వ్యవస్థ లేకపోవడం స్థానిక ప్రజల దుర్భర స్థితికి అద్దం పడుతోందని సరైన డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో ఇళ్ల నుంచి వచ్చే మురుగునీరంతా వీధుల్లోనే నిలిచిపోతోందని దీంతో కాలనీలన్నీ బురదమయంగా మారి, నడవడానికి కూడా వీల్లేని పరిస్థితి ఏర్పడిందని అవేదన వ్యక్తం చేశారు. నిలిచిన మురుగునీటి వల్ల దోమలు, ఈగలు విపరీతంగా పెరిగిపోయి. మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలుతున్నాయి. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర అనారోగ్యాల బారిన పడుతున్నారు.50 ఏళ్ల చరిత్ర ఉన్న కాలనీపై ఈ స్థాయి వివక్ష చూపడం ఎంతవరకు సమంజసమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి, యుద్ధప్రాతిపదికన ఈ దళిత కాలనీలో శాశ్వత డ్రైనేజీ సిసి రోడ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటి సభ్యులు మాజీ ఎంపిపి నాగటి ఉపేందర్ పార్టీ సీనియర్ నాయకులు బండ జగన్మోహన్ రెడ్డి, బోయిని మల్లేష్, నేమనంది లింగయ్య,నాగటి మహేష్, ఏభూషి సాయిలు , నాగటి నరేష్, నోముల లక్ష్మమ్మ, లింగయ్య తదితరులు పాల్గొన్నారు

# ఆదర్శ నేత అనుములపురి బిక్షం



**సూర్యాపేట(జనంసాక్షి):**
ఆదర్శ నేత మాజీ కౌన్సిలర్ అనుములపురి బిక్షం ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఎం వాణిజ్య భవన్ కార్యదర్శి బొమ్మిడి లక్ష్మీనారాయణ అన్నారు.ఆదివారం సిపిఎం వాణిజ్య భవన్ శాఖ ఆధ్వర్యంలో వాణిజ్య భవన్ సెంటర్ లో సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ అనుములపురి భిక్షం 6వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అనుములపురి భిక్షం ప్రజల సమస్యల పరిష్కారం కోసం జీవితాంతం పోరాడిన ప్రజానాయకుడని కొనియాడారు. కార్మికులు, పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేశారని, సూర్యాపేట పట్టణ అభివృద్ధికి విశేష సేవలందించారని తెలిపారు. సాదాసీదా జీవనం, నిబద్ధత, ప్రజాసేవ పట్ల ఆయనకు ఉన్న అంకితభావం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు.ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం మరింత చిత్తశుద్ధితో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు,సిపిఎం నాయకులు అబ్బగాని బిక్షం, చిత్రం భద్రమ్మ,అనుముల పూరి వెంకమ్మ, వెంకటేశ్వర్లు, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన బాల్యం పోలియో చుక్కలతోనే సాధ్యం



**సూర్యాపేట(జనంసాక్షి):**
ప్రతి చిన్నారి ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు పోలియో చుక్కలు ఎంతో కీలకమని 18వ వార్డు కౌన్సిలర్, డాక్టర్ పూర రామ్మూర్తి యాదవ్ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని 18వ వార్డు సుందరయ్య నగర్‌లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమానికి ప్రతి తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, ఒక్క చిన్నారి కూడా ఈ కార్యక్రమానికి దూరం కాకుండా చూడాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో తల్లిదండ్రులతో పాటు సమాజానిదీ సమాన బాధ్యత అని అన్నారు.పోలియో రహిత భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆశ విజయలక్ష్మి, అంగన్వాడి టీచర్ బి.స్వరాజ్యం, సిబ్బంది యమున, సుమలత, అనూష తదితరులు పాల్గొన్నారు.